PRGI Reg No -"APTEL/26/A1193

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 76, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, బుధవారం - 06 - మే - 2026 , వెల రూ.5/-

చదవండి..... చదివించండి...
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571




## ఏపీకి 'క్యారియర్' కిక్..
## రూ.1000 కోట్లతో ఏసీల తయారీ ప్లాంట్

- ఏపీకి మరో భారీ విదేశీ పెట్టుబడి
- శ్రీసిటీలో ఏసీల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్న క్యారియర్
- రూ.1000 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ.. 3000 మందికి ఉపాధి
- నేడు పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న మంత్రి నారా లోకేశ్
- మూడు దశల్లో 2028 నాటికి పూర్తికానున్న ప్రాజెక్ట్

# విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం గెజిట్..

## చిరకాల స్వప్నం నెరవేరిందన్న సీఎం చంద్రబాబు

- ★ విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌పై గెజిట్ విడుదల
- ★ ఏపీ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందన్న సీఎం చంద్రబాబు
- ★ ప్రధాని మోదీ, రైల్వే మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి
- ★ 2026 జూన్ 1 నుంచి అధికారికంగా జోన్ కార్యకలాపాలు ప్రారంభం
- ★ ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది దోహదపడుతుందని ఆశాభావం




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నమైన విశాఖపట్నం రైల్వే జోన్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ మిగతా.. 2లో

## ఈ నెల 9న బెంగాల్ లో కొలువుదీరనున్న బీజేపీ ప్రభుత్వం




పశ్చిమ బెంగాల్ లో బీజేపీ ఘన విజయం
ఠాగూర్ జయంతి నాడు ప్రమాణస్వీకారం
సీఎం పదవికి రాజీనామా చేయాలని మమతను కోరనున్న గవర్నర్



### శస్త్రచికిత్స తర్వాత తొలిసారి
## బయటకొచ్చిన పవన్ కల్యాణ్

- దివంగత మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావుకు నివాళి
- హైదరాబాద్‌లో నాదెండ్ల చిత్రపటానికి పుష్పాంజలి
- మంత్రి నాదెండ్ల మనోహర్, కుటుంబ సభ్యులకు పరామర్శ
- గత నెలలో అనారోగ్యం కారణంగా రాలేకపోయిన పవన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, శస్త్రచికిత్స అనంతరం పూర్తిస్థాయిలో కోలుకున్నాక తొలిసారిగా మిగతా.. 2లో

# 26వ తేదీలోగా కొత్త ధరలు, చార్జీలు ఖరారు చేయాలి

## జస్టిస్ లోకూర్ కమిషన్ నివేదిక ఆధారంగా విచారణ

- ❖ కరెంట్ అక్రమాలపై సీబీఐ!
- ❖ మంత్రివర్గ భేటీలో కీలక నిర్ణయం
- ❖ మీడియాకు వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి
- ❖ ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం, యాదాద్రి, భద్రాద్రి ప్లాంట్లపై నివేదిక సీబీఐకి అప్పగించాలని తీర్మానం
- ❖ భూముల మార్కెట్ ధరలు,రిజిస్ట్రేషన్ చార్జీల పెంపునకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్




హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందంతో పాటు యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణంలో తీవ్ర అక్రమాలు చోటుచేసుకున్నాయని సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ మదన్ బి.లోకూర్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా..వీటిపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) విచారణ కోరాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. మిగతా.. 2లో




## రేవంత్ ఇచ్చిన హామీలకు.. ఇప్పుడు చేస్తున్న పనులకు పొంతన లేదు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్న ఈటల
- బిల్లులు అందక కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన
- మమత అహంకారానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని వ్యాఖ్య



## రైతును రాజు చేసేంత వరకు విశ్రమించం ... పొంగులేటి

- లక్ష రూపాయల రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వం పదేళ్ల సమయం తీసుకుందన్న పొంగులేటి
- గతంలో వరి వేస్తే ఉరి అనే పరిస్థితి ఉండేదన్న మంత్రి
- సన్న వడ్లకు బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని వెల్లడి

హైదరాబాద్: తమది రైతు పక్షపాత ప్రభుత్వం అని మిగతా.. 2లో

## తమిళనాడు సీఎం పదవికి స్టాలిన్ రాజీనామా

### అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఘోర పరాజయం




నటుడు విజయ్ టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరణ
స్టాలిన్ రాజీనామాను ఆమోదించి ఆపద్ధర్మ సీఎంగా కొనసాగాలని కోరిన గవర్నర్
సొంత నియోజకవర్గం కొళత్తూరులోనూ ఓటమి పాలైన స్టాలిన్

# ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే ముందు మూడు మార్గాలు!

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో హంగ్ ఫలితాలు

తమిళనాట రాజకీయ ఉత్కంఠ..
108 సీట్లతో అతిపెద్ద పార్టీగా తమిళగ వెట్రి కళగం (టీవీకే)
మెజారిటీకి 10 సీట్ల దూరంలో నిలిచిన టీవీకే
ప్రభుత్వ ఏర్పాటుకు మూడు ప్రత్యామ్నాయాలపై ఆ పార్టీ కసరత్తు
చిన్న పార్టీలు, ఏఐఏడీఎంకే మద్దతు కోసం ప్రయత్నాలు



తమిళనాడు: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్కంఠభరిత ఫలితాలు వెలువడ్డాయి. 234 స్థానాలున్న అసెంబ్లీలో ఏ పార్టీకీ స్పష్టమైన మిగతా.. 2లో

### నేను సీఎం పదవికి రాజీనామా చేయను...
# మేం ఓడిపోలేదు....

## బెంగాల్ ఎన్నికల ఫలితాలను తిరస్కరించిన మమతా బెనర్జీ

100 స్థానాలను అక్రమంగా దక్కించుకున్నారని ఆరోపణ
ఎన్నికల అక్రమాలపై 15 మందితో ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ
భవానీపూర్‌లో ఓడినా రాజీనామా చేయబోనని స్పష్టీకరణ
మమతకు ఇండియా కూటమి నేతల మద్దతు




బెంగాల్ : పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పూర్తిగా తిరస్కరించారు. తాను సీఎం పదవికి రాజీనామా

## మమత, స్టాలిన్ ఓటమిపై ఒవైసీ కీలక వ్యాఖ్యలు

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ద్వారా భారీగా ముస్లిం ఓట్లు తొలగించారన్న ఒవైసీ
బెంగాల్‌లో 31 లక్షల ఓట్లు గల్లంతయ్యాయన్న ఎంఐఎం అధినేత
ఓట్ల తొలగింపు వల్లే ప్రతిపక్షాలు ఓటమిపాలయ్యాయని వ్యాఖ్య




# ఢిల్లీలో కూడా ఇలాగే గెలిచారు

## బెంగాల్‌లో బీజేపీ గెలుపుపై స్పందించిన కేజ్రీవాల్

మోదీ వేవ్ ఉన్నప్పుడే ఢిల్లీ, బెంగాల్‌లో బీజేపీ గెలవలేకపోయిందన్న కేజ్రీవాల్
మోదీకి ప్రజాదరణ తగ్గుతున్న సమయంలో ఎలా గెలిచిందని ప్రశ్న
ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఖూనీ చేస్తోందని ఆగ్రహం



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించడంపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఢిల్లీ తర్వాత, బెంగాల్‌లో కమలం పార్టీ విజయంపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీకి ప్రజాదరణ తగ్గుతున్న మిగతా.. 2లో

## ఇంటర్మీడియట్ లో హెచ్. ఇ. సీ టాపర్స్ కు సివిల్ సర్వెంట్స్ గా రూపొందే అవకాశాలు కల్పించండి

-యునైటెడ్ హిస్టరీ లెక్చరర్స్ అసోసియేషన్ యూనియన్ వినతి



విజయవాడ, మే 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ఇంటర్మీడియట్ స్థాయిలో హెచ్ ఇ సి గ్రూప్ తో చదివిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయి లో టాపర్స్ గా నిలిచినప్పటికీ వారికి డిగ్రీ స్థాయిలో సరైన గైడెన్స్ కాని, సరైనటువంటి కెరీర్ ఎంపిక గాని లేక సాధారణ విద్యార్థులుగా మిగిలిపోతున్నారని యునైటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి. బాబురావు, ఉపాధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి, ప్రధాన కార్యదర్శి జెన్నీ ఆనంద్ కుమార్, సంయుక్త కార్యదర్శి వై. ప్రసన్నలు ఇంటర్మీడియట్ కమీషనర్ రజిత్ భాషా ని కలిసి వినతి పత్రం అందచేశారు. తాడేపల్లి లోని ఇంటర్మీడియట్ కమీషనర్ కార్యాలయంలో కమీషనర్ రంజిత్ భాషా ని కలిసిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రముఖ కోచింగ్ సంస్థలు ఈ విద్యార్థులను దత్తత తీసుకోవడం ద్వారా లేదా కోచింగ్ లో ఉచితంగా ప్రవేశం కల్పించి, వారికి తగిన మెటీరియల్ అందించడం ద్వారా చక్కటి సివిల్ సర్వెంట్స్ ను, గ్రూప్స్ అధికారులను అందించవచ్చని ఆ దిశగా ప్రభుత్వం తరపున ఇంటర్మీడియట్ డిపార్ట్మెంట్ నుండి తగిన సూచనలు అందేలా సహకారం అందించాలని కోరారు. స్పందించిన కమిషనర్ రంజిత్ భాష ఈ ప్రతిపాదన పట్ల ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఇది చాలా మంచి ఆలోచనని, తాను కర్నూలు కలెక్టర్ గా పని చేసినప్పుడు కోచింగ్ సెంటర్ల ద్వారా ఆన్లైన్ లో దాదాపు మూడు నెలల పాటు ఉచితంగా కోచింగ్ అందేలాగా తగిన చర్యలు తీసుకున్నానని అది ఎంతో విజయం సాధించిందని తెలిపారు. అలాగే కోచింగ్ సంస్థలు నుండి అటువంటి ప్రతిపాదనతో వస్తే ప్రభుత్వం ద్వారా, ఇంటర్మీడియట్ విద్యా శాఖ ద్వారా అందుకు తగిన ప్రోత్సాహం అందేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. చరిత్ర అధ్యాపకుల సంఘ సభ్యులు తాము తప్పని సరిగా కృషి చేసి ఆయా సంస్థల నుండి ప్రతిపాదన తో వస్తామని సంతోషం తో కృతజ్ఞతలు వ్యక్తం చేసి కమిషనర్ ని శాలువాతో సత్కరించారు.

## కూటమి ప్రభుత్వంలోనే గుడివాడ అభివృద్ధి

-ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

-బస్టాండ్ నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే.

-భావోద్వేగంతో కూడిన ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత.




గుడివాడ, మే 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ప్రజా సమస్యలను కూటమి ప్రభుత్వంలో పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. ప్రజల భావోద్వేగా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గుడివాడ నూతన బస్టాండ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాము మంగళవారం పరిశీలించారు. మూడు అడుగుల మేర నిర్మించిన భవన ఫుట్టింగ్స్ పనులను చూసి అధికారులతో సమీక్షించారు. మెయిన్ రోడ్డుకు నాలుగు అడుగుల ఎత్తు లెవెలింగ్ జరుగుతుందనీ తెలిపిన అధికారులు, నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. భారీ వర్షం వచ్చినా నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుతోపాటు, డిజైన్ ప్రకారం పనులు జరగాలని అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము బస్టాండ్‌లో పర్యటించి ప్రయాణికులతో మాట్లాడారు. బస్సులో ప్రయాణిస్తున్న మహిళలతో ఉచిత బస్సు పథకం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. పలువురు చిన్నారులతో సరదాగా ముచ్చటించి, ప్రతి ఒక్కరు ఎండల్లో తగు జాగ్రత్తలు తీసుకుంటూ రాకపోకలు సాగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చాకే గుడివాడ అభివృద్ధికి మహర్దశ పట్టిందన్నారు. ఆరు కోట్లతో మొదట విడతగా బస్టాండ్ నిర్మిస్తున్నామని, రెండో విడతగా బస్టాండ్ ప్రాంగణంలో అభివృద్ధి పనులు జరుగుతాయని తెలిపారు. ప్రయాణికుల సౌకర్యాలకు పెద్దపీట వేస్తూ బస్టాండ్ పనులను వేగవంతంగా చేస్తున్నామన్నారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న బస్టాండ్ సమస్యనే కాదు, బైపాస్ రోడ్డు, శివారు కాలనీల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వంలోనే జరిగాయన్నారు. గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, సీనియర్ నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, రామిదేని వేణుబాబు, డిపో మేనేజర్ సునీల్, ఆర్టీసీ అధికారులు తదితరులు ఎమ్మెల్యే రాము వెంట పర్యటనలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో రాష్టానికి, మన జిల్లాకు మంచి గుర్తింపు తెచ్చేది విద్య, క్రీడలు మాత్రమేనని యువత ఆలోచనలు చెయ్యాలి

– విద్యార్థిదశ నుంచే విద్యతో పాటు క్రీడలు, వృత్తినైపుణ్యం వైపు విద్యార్థులు అడుగులు వెయ్యాలి- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి




ఏలూరు, నేటి శుభోదయ ::: జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం 2025--26 విద్యా సంవత్సరానికి జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎస్ఎస్ సి పబ్లిక్ పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలలలో జిల్లాస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన 34 మంది విద్యార్థిని, విద్యార్థులకు వారి ప్రధానోపాధ్యాయులు, తల్లి, తండ్రులు సమక్షంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ప్రతిభా పురస్కారాలు అందజేసి, పేరుపేరున పలకరించి అభినందించారు. విద్యార్థులతో మమేకం అయ్యి భవిష్యత్తు కార్యాచరణను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారి తల్లి,తండ్రులు వారి మనోభావాలను జిల్లా కలెక్టరుతో పంచుకుని, ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాష్ట్రానికి, మన జిల్లాకు మంచి గుర్తింపు తెచ్చేది విద్య, క్రీడలు మాత్రమేనని యువత ఆలోచనలు చేసి, ముందుకు అడుగులు వెయ్యాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ అనేక వినూత్న మార్పులతో విద్యావ్యవస్థను మరింత అభివృద్ధి చేస్తోందన్నారు. ప్రతి విద్యార్థి నిర్దిష్టలక్ష్యాన్ని ఎంచుకుని, ప్రణాళికతో ముందుకు సాగితే తప్పక విజయం సాధించవచ్చునని తెలిపారు. జిల్లాలో ప్రతి విద్యార్థి అంకిత భావంతో, ప్రణాళికా బద్ధంగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు విజయానికి ఉపాధ్యాయులు కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, సాంకేతికతతో కూడిన వినూత్న బోధన పద్ధతులను ప్రవేశ పెడుతున్నామని తెలిపారు. విద్యార్థులు శారీరక, మానసిక వికాసానికి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. చిన్నవయస్సు నుంచే భావ వ్యక్తీకరణ, మంచిని వినడం, ఆలోచన శక్తివంటి లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలుపై ఉన్న అపోహలను విడనాడి ప్రభుత్వ పాఠశాలలు ప్రాముఖ్యతను గుర్తించాలని తల్లిదండ్రులకు సూచించారు. నిరుపేదలకు విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధమని, తల్లిదండ్రులు కష్టాన్ని గుర్తించి విద్యార్థులు కష్టపడి చదవాలని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను కూడా ముందుకు తీసుకురావడంలో ప్రభుత్వ పాఠశాలలు విశేషకృషి చేస్తున్నాయని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థులు తల్లులు ఖాతాల్లో ఒక్కో విద్యార్థికి రూ 15 వేలు చొప్పున జమ చేస్తున్నామని అన్నారు. ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నామని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదివి విద్యార్థులు బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ,



జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి వై.విశ్వమోహన్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ డిడి ఆర్.వి.నాగరాణి, సర్వశిక్ష అభియాన్ ఏపిసి కె.పంకజ్ కుమార్, డిసివో యన్.భారతి, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లేస్ మీరు చెప్పినా...

-వైసీపీకి మంత్రి సవిత సవాల్

-వైసీపీ నేతలపై మంత్రి సవిత విసుర్లు, ఉన్న పరిశ్రమలనే రాష్ట్రం నుంచి తరిమేశారు.

-పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటుపై మంత్రి సవిత హర్షం

-సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

=ఏరోస్పేస్ పరిశ్రమ రాకతో వేలాది మందికి ఉపాధి

-మారనున్న సత్యసాయి జిల్లా రూపురేఖలు : మంత్రి సవిత





గోరంట్ల, మే 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) 'రహదారులు లేని గ్రామాలకు రోడ్లు వేస్తున్నామని, రహదారులే అభివృద్ధికి రాచమార్గాలు, బూచేపల్లికి రోడ్డు వేసిన తరవాతే వస్తానని చెప్పాను. ఈరోజు చేసి చూపించాను...గత పాలకులు మీటరు రోడ్డు కూడా వేయలేదు కూటమి ప్రభుత్వం ఏర్పడిన చేసిన అభివృద్ధిపై నేను చర్చకు ఛాలెంజ్ చేస్తున్నాను... ప్లేస్ మీరు డిసైడ్ చేసినా... నేను డిసైడ్ చేసినా చర్చకు సిద్ధం. అని వైసీపీ నాయకులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సవాల్ విసిరారు. అయిదేళ్ల పాలనలో జగన్ రెడ్డి చేసేందేమీ లేదని, ఆయనదంతా చోరీ క్రెడిట్ అని , తమది అభివృద్ధి క్రెడిట్ అని అన్నారు. ఆయన చోరీ క్రెడిట్ ను చోరీ చేయాల్సిన దౌర్భాగ్యస్థితిలో ఎవరూ లేరన్నారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం రూ.60 లక్షలతో కరావులపల్లి నుంచి కరావులపల్లి తండా వరకు నిర్మించిన బీటీ రోడ్డు, రూ.2.47 కోట్లతో బూచేపల్లి నుంచి కొత్తపల్లి వరకు నిర్మించిన బీటీ రోడ్డును జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కలిసి మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో రహదారుల నిర్మాణాలకు, అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. రోడ్లేలేని గ్రామాలకు బీటీ, సీసీ రహదారులు నిర్మిస్తున్నారన్నారు. రోడ్లతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

### రోడ్డేసి మీ ఊరికి వచ్చా.

గత ఎన్నికల్లో తమ గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని ఆనాడు బూచేపల్లి గ్రామస్తులు తన దృష్టి తీసుకొచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు. ఆనాడే తాను చెప్పానని, రోడ్డేసిన తరవాత బూచేపల్లికి వస్తాయని స్పష్టం చేశానని మంత్రి సవిత తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ రూ.2.50 కోట్లతో బూచేపల్లికి బీటీ రోడ్డు నిర్మించామన్నారు. బూచేపల్లి పంచాయతీలో రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గత ఎన్నికల్లో తాను అత్యధిక మెజార్టీతో గెలుపొందడానికి బూచేపల్లి గ్రామస్తులు సహకారమందించారన్నారు. వారి రుణం తీర్చుకోలేనిదాని, బూచేపల్లి అభివృద్ధి శాయశక్తులా కృషి చేస్తానని మంత్రి సవిత తెలిపారు.

### అభివృద్ధిపై చర్చకు రండి.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన 23 నెలల కాలంలో ఎంతో అభివృద్ధి చేశామని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ నియోజక వర్గంపైగాని, పులివెందుల, ధర్మవరంలో అభివృద్ధి గురించిగాని తాను చర్చకు సిద్ధమని, వైసీపీ నాయకులు ముందుకు రావాలన్నారు. ప్లేస్ వారికి చెప్పమంటారా... తనకే చెప్పమంటారా...? అంటూ మంత్రి సవిత ఛాలెంజ్ చేశారు. గతంలో వలస పక్షుల పాలనలో పెనుకొండ నియోజక వర్గంలో అభివృద్ధి జాడేలేదన్నారు. మీటరు రోడ్డు కూడా వేయలేదన్నారు.

### జగన్ చోరీ క్రెడిట్ మాకు అక్కర్లేదు.

అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడుతూ, అయిదేళ్ల పాలనలో రాష్ట్రానికి జగన్ రెడ్డి చేసిందేమీ లేదని మండిపడ్డారు. చివరికి పెట్టుదారులను కూడా వదల్లేదని, వారిని కూడా బెదిరింపులకు పాల్పడ్డారని అన్నారు. రాష్ట్రం నుంచి పరిశ్రమలను తరిమేసిన ఘనత జగన్ రెడ్డిదేనన్నారు. రాష్ట్రానికి ఒక కొత్త పరిశ్రమ తీసుకొచ్చారా... ఒక సాగునీటి కాలువ కూడా పూర్తి చేశారా.. అని నిలదీశారు. జగన్ ఏమి చేశారని, క్రెడిట్ చోరీకి పాల్పడడానికి అని ప్రశ్నించారు. జగన్ రెడ్డిది అంతా చోరీ క్రెడిట్ నని, ఆ క్రెడిట్ తమకు అక్కర్లేదని అన్నారు. ఆయన హయాంలో ఏయే ఒప్పందాలు జరిగాయో.. వివరించాలని మంత్రి నారా లోకేశ్ అడిగారని, దానికి వైసీపీ నేతలు ఎందుకు నోరెత్తడం లేదని మంత్రి సవిత ప్రశ్నించారు.

### సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

పుట్టపర్తిలో రూ.లక్ష కోట్లతో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం నెలకొల్పనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ రాకతో వేలాది మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఇప్పటికే కియా, బెల్ వంటి పరిశ్రమలు



వచ్చాయన్నారు. తాజాగా యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ రానుండడంతో, ఈ ప్రాంతం రూపు రేఖలే మారిపోనున్నాయన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో భారీ పరిశ్రమల ఏర్పాటుకు రేయింబవళ్లు కృషి చేస్తున్నారని సీఎం చంద్రబాబునాయుడిని కొనియాడారు. సోమందేపల్లి, సత్యసాయి జిల్లాల తరపున సీఎం చంద్రబాబుకు ధన్యవాదాతు తెలియజేశారు. అంతకుముందు బీటీ రోడ్ల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి సవితకు బూచేపల్లి వాసులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్. ఇతర అధికారులు, ఉద్యోగులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీవారి సేవలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్



తిరుపతి,ఏలూరు, నేటి శుభోదయ ::: మంగళవారం తిరుమల వచ్చిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు ఎంపీని పట్టు వస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ విశాఖ రైల్వే జోన్

– ఫలించిన చంద్రబాబు కృషి



విశాఖపట్నం, నేటి శుభోదయ ::: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతర కృషి, పట్టుదలతో రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నమైన విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ సాకారమైంది. 2026 జూన్ 1 నుంచి విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించబోతున్నట్లు, ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తాజాగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి సౌత్ సెంట్రల్ రైల్వే జోన్.సికింద్రాబాద్. తెలంగాణ రాష్ట్రానికి వెళ్లిపోవడంతో నవ్యాంధ్రప్రదేశ్ కు రైల్వే జోన్ లేకుండా పోయింది. రాష్ట్రానికి రైల్వే జోన్ కావాలని రాష్ట్ర విభజన జరిగిన నాటినుండి రైల్వే జోన్ కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రంపై ఒత్తిడి తెస్తూనే ఉన్నారు. ఆ కల ఎట్టకేలకు నెరవేరబోతుంది. ప్రస్తుతం వీఎంఆర్డీఏ డెక్లో తాత్కాలికంగా జీఎం కార్యాలయం ఏర్పాటు చేయగా, ఆరిలోవలో శాశ్వత కార్యాలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతుండటం. చంద్రబాబు చొరవతో పెండింగ్లో ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోవడంతో, ఆంధ్రప్రదేశ్కు సొంత రైల్వే జోన్ కల నెరవేరినట్లయింది.

## శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు



గుడివాడ, మే 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థాన మండపంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు ఘనంగా జరిగాయి. 100 మంది దంపతుల జంటలు పీటలపై కూర్చొని పూజలు చేశారు. లోక కళ్యాణార్థమై విశిష్టత కలిగిన శ్రీ సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయంలో లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నామని దేవస్థానం ధర్మకర్తల కమిటీ చైర్మన్ శాయన రాజేష్ తెలిపారు. హోమ పూజల్లో దేవస్థానం యార్లగడ్డ వాసు, కమిటీ



సభ్యులు , లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సెప్టిక్ షాక్‌తో కిడ్నీ సమస్య

– యశోద వైద్యుల అత్యాధునిక చికిత్సతో ప్రాణాపాయం నుంచి బయటపడిన రోగి




ఖమ్మం, నేటి శుభోదయ ::: సెప్టిక్ షాక్‌తో మల్టీ ఆర్గన్ డిస్‌ఫంక్షన్, అక్యూట్ కిడ్నీ ఇంజరీతో బాధపడుతున్న ఖమ్మం జిల్లాకు చెందిన 51 ఏళ్ల మహిళకు యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్‌లో విజయవంతంగా చికిత్స అందించారు. కమ్యూనిటీ-అక్వైర్డ్ న్యూమోనియా (సిఏపి) కారణంగా పరిస్థితి విషమించి, శ్వాస ఇబ్బంది, కాళ్ల వాపు, మూత్ర విసర్జన తగ్గడం వంటి లక్షణాలతో రోగి అత్యవసరంగా ఆసుపత్రిలో చేరారు.డా. చేతన్ వీరమనేని నేతృత్వంలోని నెఫ్రాలజీ, పుల్మనాలజీ, కార్డియాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల సమన్వయంతో రోగికి సమగ్ర చికిత్స అందించారు. అధునాతన డయాలిసిస్ విధానాలు అయిన సిఆర్ఆర్ టి (ఓఎక్స్ ఐఆర్ ఐఎస్ ఫిల్టర్‌తో) అనంతరం ఎస్ ఎల్ఈడి సెషన్లు నిర్వహించి, శరీరంలో చేరిన విషతుల్యాలను తొలగించారు. న్యూమోనియా మరియు ప్లూరల్ ఎఫ్యూషన్‌కు ప్రత్యేక యాంటీబయోటిక్స్, శ్వాస సహాయక చికిత్స అందించగా, హృదయ పనితీరును స్థిరపరచడానికి అవసరమైన చికిత్సలు కూడా చేశారు. సమయానికి చేపట్టిన చికిత్స, మల్టీ-డిసిప్లినరీ వైద్య బృందం సమన్వయం, ఆధునిక సాంకేతిక సదుపాయాల వల్ల రోగి ఆరోగ్యం మెరుగై ఎటువంటి క్లిష్టతలు లేకుండా డిశ్చార్జ్ అయ్యారు. ఇలాంటి క్లిష్టమైన సెప్సిస్ కేసుల్లో త్వరితగతిన చికిత్స అందించడం ప్రాణాలను కాపాడడంలో కీలకమని వైద్యులు తెలిపారు. యశోద ఆసుపత్రిలో ఉన్న అత్యాధునిక ఐసీయూ సదుపాయాలు, హై-ఎండ్ డయాలిసిస్ యంత్రాలు, అనుభవజ్ఞులైన వైద్యుల బృందం అత్యాధునిక సాంకేతికత, నిపుణులైన వైద్యుల బృందం అందుబాటులో ఉండటం వల్లే ఇలాంటి క్లిష్టమైన కేసులకు విజయవంతంగా చికిత్స చేయగలుగుతున్నామని ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాస్ చిదుర తెలిపారు. సంక్లిష్ట కిడ్నీ వ్యాధులకు సురక్షితమైన వైద్యం అందించడంలో తమ ఆసుపత్రి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని స్పష్టం చేశారు.

## బనగానపల్లె తాసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల దాడులు



నంద్యాల, నేటి శుభోదయ :::బనగానపల్లె పట్టణంలోని కోనాపురం నారాయణరెడ్డి 121 సర్వే నెంబర్ చుక్కల భూమిని పట్టా భూమిగా మార్చడానికి బనగానపల్లె కరెంట్ ఆఫీస్ దగ్గర 50 వేల రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మండల సర్వేయర్ హుస్సేన్ భాష .బనగానపల్లె తాసిల్దార్ రాజీవ్ రెడ్డి కి అక్కడినుండే సర్వేర్ హుస్సేన్ భాష తో ఫోన్లో మాట్లాడించిన ఏసీబీ డిఎస్పి సోమన్న.50,000 డబ్బులు తీసుకుని బనగానపల్లె తాసిల్దార్ కార్యాలయానికి రావాలని ఫోన్లో మాట్లాడిన బనగానపల్లె తహశీల్దార్ రాజీవ్ రెడ్డి మండల సర్వేయర్ హుస్సేన్ భాష ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.

## పనులు అయ్యే... చెల్లింపులు లేవే



పులిచెర్ల, మే 5,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం, రాజులపల్లిలో ఏర్పాటు చేసిన మ్యాజిక్ డ్రైన్లు వినియోగానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, సంబంధిత చెల్లింపులు ఇంకా పూర్తిగా జరగకపోవడం గ్రామస్థుల్లో అసంతృప్తి కలిగిస్తోంది. గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడం, నీటి వినియోగాన్ని సమర్థంగా నిర్వహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేసింది.ఈ క్రమంలో రాజులపల్లిలో సుమారు రూ.7 లక్షలతో పనులు చేపట్టి పూర్తి చేశారు. సాధారణ కాలువలతో పోలిస్తే ఈ మ్యాజిక్ డ్రైన్లు ప్రత్యేక నిర్మాణంతో ఉండి, ఇళ్ల నుంచి వచ్చే మురికినీరు నేలలోనే శోషించబడే విధంగా రూపొందించబడ్డాయి. దీని వల్ల కాలువల శుభ్రత సమస్యలు తగ్గడమే కాకుండా నీటి నిల్వకు కూడా తోడ్పడుతుంది.అయితే పనులు ముగిసి దాదాపు పది నెలలు కావొచ్చినా, ఉపాధి హామీ పథకం కింద కూలీలకు మాత్రమే చెల్లింపులు జరిగాయి. మెటీరియల్ ఖర్చులకు సంబంధించిన బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉండటంతో పనులు చేసిన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. సమస్యపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, బకాయి చెల్లింపులను వెంటనే పూర్తి చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాకులపాడు బీరయ్యస్వామి ఆలయ పునఃప్రతిష్ఠకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కు ఆహ్వానం

**మే 11 నుంచి 13 వరకు మూడు రోజుల పాటు వైభవంగా ఉత్సవాలు**

**విజయవాడ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలసి ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ సభ్యులుద-భక్తులకు ఇబ్బందులు లేకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచన**

**-భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని పిలుపు**



విజయవాడ, మే 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) బాపులపాడు మండలం కాకులపాడు గ్రామంలో నూతనంగా పునఃనిర్మించిన శ్రీ కామావతి సమేత బీరయ్యస్వామి ఆలయ పునఃప్రతిష్ఠా మహోత్సవాలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు. విజయవాడలోని ఆయన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మే 11 నుండి 13 వరకు మూడు రోజుల పాటు జరిగే ప్రతిష్ఠాత్మక వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణపై కమిటీ సభ్యులతో యార్లగడ్డ చర్చించారు. అత్యంత వైభవంగా నిర్వహించ తలపెట్టిన ఈ పునఃప్రతిష్ఠా ఉత్సవాలలో సతీసమేతంగా పాల్గొని, స్వామివారిని దర్శించుకోవాలని ఎమ్మెల్యేను కమిటీ సభ్యులు సాదరంగా కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి, స్వామివారి ఆశీస్సుల కోసం ఉత్సవాలకు హాజరవుతానని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ దివ్యమైన వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు దన్నే దుర్గారావు, జాస్తి భూపతి, ఏఎంసీ డైరెక్టర్ మున్నంగి శేషగిరిరావు, చలసాని శ్రీనివాసరావు, ఎనికెపల్లి శ్రీనివాసరావు, అన్నే చైతన్య, చేనుబోయన బీరయ్య, పడకల శేఖర్, చేనుబోయన రాము, మాయర పూర్ణ, చేనుబోయన వెంకటేశ్వరరావు, దన్నే మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ యూనిటీ ఫౌండేషన్ తరపున రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి గా నియమింపబడిన రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకురాలు ఖండవిల్లి లక్ష్మికి అభినందనల వెల్లువ




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);జై భీమ్ యూనిటీ ఫౌండేషన్ తరపున రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి గా నియమింపబడిన రాష్ట్ర ఎస్సీ సెల్ టీడీపీ నాయకురాలు, రాష్ట్ర హ్యూమన్ రైట్స్ మహిళా కౌన్సిల్ అధ్యక్షురాలు ఖండవిల్లి లక్ష్మికి జిల్లా వ్యాప్తంగా దళిత సోదరులు, పాస్టర్లు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేస్తున్నారు.మంగళవారం ఎస్సీ యూత్ నాయకులు విజయ్, ఆయన మిత్ర బృందం, అంబేద్కర్ యూత్ సభ్యులు జై భీమ్ యూనిటీ ఫౌండేషన్ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి ఖండవిల్లి లక్ష్మీని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అలాగే జిల్లా నలుమూలల నుంచి పలువురు నేతలు లక్ష్మి స్వగృహానికి చేరుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి వారందరికీ తన కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోంది

**-ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

**-74 మంది లబ్ధిదారులకు రూ.61,25,626లు చెక్కులు పంపిణీ**

**-కూటమి ప్రభుత్వంలో 1,392 మందికి రూ.11.50 కోట్లు సీఎంఆర్ఎఫ్ సహాయం**



అవనిగడ్డ, మే 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మెడికల్ బిల్లుల రీ-ఎంబర్స్ మెంట్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 74 మంది లబ్ధిదారులకు రూ.61,25,626లు ఆర్థిక సహాయం చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలో 1,392 మందికి రూ.11,49,84,561లు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. పేదలు తమ వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం కోరుతూ పంపే దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కారం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీలకు అతీతంగా పేదలందరికీ ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# భారతదేశంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ'

**- రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు. కోరుకొండ, శ్రీరంగపట్నంలో విజయోత్సవ వేడుకలు..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);భారతదేశంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ ఎదిగిందని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంతో కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోరుకొండ, శ్రీరంగపట్నం గ్రామంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక వెస్ట్ గానుగగూడెం నుంచి కోరుకొండ రామసేన కార్యాలయం వరకు తీన్మార్ డప్పులు, బాణాసంచా కాల్పులతో ఊరేగింపు నిర్వహించారు. రామసేన కార్యాలయం వద్ద



కంబాల శ్రీనివాస కేక్ కటింగ్ నిర్వహించి, నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 15 ఏళ్ల మమతా బెనర్జీ పాలనకు తెరదించుతూ, బీజేపీ అద్భుతమైన విజయాన్ని సాధించిందని పేర్కొన్నారు. ఈ విజయం కేవలం రాజకీయ మార్పు మాత్రమే కాకుండా, అక్కడ స్థిరత్వం, సుపరిపాలన అభివృద్ధికి ప్రజలు నాంది పలికారన్నారు. భారతదేశాన్ని నాశనం చేయడానికి మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్ ని ముఖద్వారంగా ఉపయోగించుకుంటుందన్నారు. నిన్నటి ఫలితాలు మమత బెనర్జీకి చెంపపెట్టు అన్నారు. పైసాచిక ప్రభుత్వాన్ని నడుపుతూ అక్కడి హిందువులు, అన్ని వర్గాల ప్రజలను చిత్రహింసలు పెడుతూ ఆనందం పొందేదన్నారు. ఎన్నికల వచ్చిన ప్రతిసారి దొంగ ఓట్లతో గెలుస్తూ, అరాచక పాలనను కొనసాగించిందన్నారు. నూతనంగా ఏర్పడిన బీజేపీ ప్రభుత్వంలో పశ్చిమ బెంగాల్ మరింత అభివృద్ధి చెందుతుందని, అక్కడి ప్రజలు శాంతియుతంగా జీవనం సాగిస్తారన్నారు. అనంతరం మండలంలోని శ్రీరంగపట్నం గ్రామంలో వేడుకలు నిర్వహించారు. శ్రీ మోదకొండమ్మ, పందుళ్ళమ్మ ఆలయాల సమీపంలో నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించారు. మెయిన్ సెంటర్ ప్రధాన వీధుల్లో ఇంటింటికి వెళ్లి కంబాల శ్రీనివాసరావు ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# సింగిల్ స్క్రీన్ థియేటర్ల మనుగడను కాపాడండి

**-సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌కు ఆంధ్రప్రదేశ్ స్టేట్ సినీ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ప్రతినిధుల విన్నపం**

**మెయింటెనెన్స్ ఛార్జీలను ఏసీ థియేటర్లకు రూ.15, నాన్-ఏసీకి రూ.7 పెంచాలని వినతి.-పెద్ద సినిమాల అదనపు టికెట్ ధరలో 20శాతం వాటా ఎగ్జిబిటర్లకు ఇవ్వాలని ప్రతిపాదన.. కరెంట్ బిల్లులు, ఆస్తి పన్ను రాయితీలపై వినతిపత్రం అందజేత-ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి దుర్గేష్ హామీ**



అమరావతి, మే 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ సినీ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ ని కలిశారు. ఈ సందర్భంగా థియేటర్ల పునరుద్ధరణ, మనుగడకు సంబంధించిన పలు కీలక అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. దశాబ్దాలుగా సామాన్య ప్రేక్షకులకు అందుబాటులో ఉంటూ వినోదాన్ని పంచుతున్న సింగిల్ స్క్రీన్ థియేటర్లు ప్రస్తుతం మల్టీప్లెక్స్ ల పోటీ మరియు ఓటీటీల ప్రభావంతో మూతపడే దిశగా వెళ్తున్నాయని అసోసియేషన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలు, మున్సిపల్ పన్నులు, కనీస నిర్వహణ ఖర్చులు భరించలేక ఎగ్జిబిటర్లు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని మంత్రి దుర్గేష్ కి వివరించారు. ప్రధానంగా ప్రస్తుతం ఉన్న నాన్ ఏసీ మెయింటెనెన్స్ ఛార్జీ రూ.3 నుండి రూ.7కి, ఏసీ థియేటర్లకు రూ.5 నుండి రూ.15కి పెంచాలని కోరారు. తద్వారా ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో అదనపు ఆదాయం కూడా సమకూరుతుందని వివరించారు.పెద్ద బడ్జెట్ సినిమాలకు ప్రభుత్వం అనుమతించే అదనపు ధరలో 20 శాతం వాటాను థియేటర్ల నిర్వహణ కోసం కేటాయించేలా ఉత్తర్వుల్లో పేర్కొనాలని విజ్ఞప్తి చేశారు. థియేటర్లకు కమర్షియల్ విద్యుత్ ఛార్జీల నుండి ఉపశమనం కలిగించాలని మరియు మున్సిపల్ ఆస్తి పన్ను తగ్గించాలని కోరారు. ఎగ్జిబిటర్ల సమస్యలను సావధానంగా విన్న మంత్రి కందుల దుర్గేష్ స్పందిస్తూ "సినిమా రంగంపై ఆధారపడిన వేలాది కుటుంబాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, సింగిల్ స్క్రీన్లు తెలుగు సంస్కృతిలో ఒక భాగమని పేర్కొంటూ ఈ సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన సానుకూల పరిష్కారం లభించేలా కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ సినీ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.ఎస్. ప్రసాదరావు (అలంకార్ ప్రసాద్), సభ్యులు గోరంట్ల బాబు(గోరంట్ల కాంపెక్స్, ఒంగోలు), గౌరీశంకర్ రాము(గుంటూరు గౌరీ శంకర్ థియేటర్)భగవాన్ (ఎస్పీ థియేటర్స్ జనరల్ మేనేజర్), ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ లను వినియోగించాలి

**- రాష్ట్ర ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్ బైరా రామకోటేశ్వరరావు**




విజయవాడ, మే 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) వాహనాలను నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ లను వాడాలని ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్ డైరెక్టర్ బైరా రామకోటేశ్వరరావు కోరారు. మంగళవారం రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా హెల్మెట్ వినియోగం పై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొని హెల్మెట్ లను పంపిణి చేసిన అనంతరం మాట్లాడారు. సురక్షిత డ్రైవింగ్ చేయండి ప్రణాలకు కాపాడుకొండని అన్నారు. ఈ సందర్భంగా 50 మంది హోమ్ గార్డులకు, ప్రాసిక్యూషన్ డైరెక్టరేట్ సిబ్బందికి హెల్మెట్ లను పంపిణి చేయడం జరిగిందన్నారు. శివ్ వడ్లమూడి, ఆస్కా బృంద సభ్యులు కిరణ్ కుమార్ బవిసెట్టి, ఈశ్వర్, మద్దల విజయ్ సమక్షంలో నిర్వహించడం జరిగిందన్నారు.





## ఉత్తమ ఫలితాల స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

**-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

**-భావదేవరపల్లి జడ్పీ హైస్కూలులో**

**పదవ తరగతి టాపర్లకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సత్కారం**



అవనిగడ్డ, మే 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఉత్తమ ఫలితాలు సాధించిన స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నాగాయలంక మండలం భావదేవరపల్లి జడ్పీ హైస్కూలులో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను సత్కరించారు. మలిశెట్టి జాహ్నవి (583 మార్కులు), పెద్ది రమ్య శ్రీవల్లి (565 మార్కులు), భోగాది భార్గవి (561 మార్కులు)లను వారి తల్లిదండ్రుల సమక్షంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. ఈ పాఠశాల టెన్త్ విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణత సాధించటం ఆదర్శనీయమన్నారు. కఠోర దీక్ష, పట్టుదలతో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఇంకొల్లు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ముగ్గురిలో ఒకరు 500లకు పైగా మార్కులు సాధించినట్లు చెప్పారు. మొత్తం 38 మంది విద్యార్థుల్లో 34 మంది ప్రథమ శ్రేణిలో పాస్ అయినట్లు తెలిపారు. జాహ్నవి 583 మార్కులతో మండలం సెకండ్ సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయనను కూడా ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎ. పి. హైకోర్టు కు ముగ్గురు న్యాయమూర్తులు

అమరావతి, మే 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఏపీ హైకోర్టుకు ముగ్గురు కొత్త న్యాయమూర్తులు.ముగ్గురు జ్యుడిషియల్ అధికారులను న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పిస్తూ సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయం.. ఏపీ హైకోర్టు నూతన న్యాయమూర్తులుగా సునీత గంధం, ఆలపాటి గిరిధర్, సీ.హెచ్. పురుషోత్తమ కుమార్ నియామకం. కొలీజియం సిఫార్సులను కేంద్ర న్యాయశాఖకు పంపిన సుప్రీంకోర్టు.

## ఇంద్రకీలాద్రిపై 'లలితా డెంటల్ హాస్పిటల్' ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం



**విజయవాడ, మే 5 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో మంగళవారం ఉదయం సిబ్బంది, భక్తుల కోసం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించబడింది. భవానిపురానికి చెందిన లలితా మల్టీస్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వారి సహకారంతో ఈ వైద్య సేవలు అందజేశారు.మహా మండపం 4వ అంతస్తులో నిర్వహించిన ఈ శిబిరంలో 100 మందికి పైగా దేవస్థాన సిబ్బంది, భక్తులు దంత పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు వారికి అవసరమైన సూచనలు ఇవ్వడమే కాకుండా, ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు.ఈ శిబిరం నిర్వహణ గురించి దంత వైద్యురాలు డాక్టర్ నిఖిత కమాటి మాట్లాడుతూ దేవాలయ సిబ్బంది నిరంతరం భక్తుల సేవలో నిమగ్నమై ఉండటం వల్ల తమ వ్యక్తిగత ఆరోగ్యాన్ని, ముఖ్యంగా దంత సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని తాము గుర్తించామన్నారు.ఈ విషయాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి వీకే శీనా నాయక్ దృష్టికి తీసుకెళ్లగా, వారు తక్షణమే స్పందించి సిబ్బంది క్షేమం కోరి మహా మండపంలో ఈ క్యాంపు నిర్వహణకు అనుమతినిచ్చారని తెలిపారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారికి కూడా ఈ పరీక్షలు నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో లలితా హాస్పిటల్ ప్రతినిధి జి.సి.వి.ఆర్ స్వామి, దేవస్థాన సిబ్బంది, హాస్పిటల్ వైద్య బృందం పాల్గొని సేవలు అందించారు. భక్తుల సౌకర్యార్థం, సిబ్బంది సంక్షేమం కోసం దేవస్థానం తీసుకుంటున్న ఇటువంటి నిర్ణయాల పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.**

## తుమ్మలూరు గ్రామంలో
## మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



(నేటిశుభోదయ మహేశ్వరం మే 05:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామంలో.. మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి జన్మదిన సందర్భంగా పార్టీ నాయకులు అభిమానులు కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో..అధ్యక్షులు. కటికల శ్రీహరి ప్రధాన కార్యదర్శి. వొళవోజ్, సుభాష్,వార్డ్. సభ్యులు ఏనుగుల. కరుణాకర్,మండల్ ఏసీ సెల్.అధ్యక్షులు బుసగాళ్ల. జంగయ్య,మాజీ బీఆర్ఎస్ అధ్యక్షులు రాజమోని శ్రీనివాస్, మాజీ. ఉప సర్పంచ్, తోకలి,దర్శన్ గౌడ్, పులిగిన్ల,గొవర్ధన్ చారీ, మాజీ వార్డ్ సభ్యులు. వొళవోజ్ అడివేయ్య..ఎస్ రాజు, ఏ సురేష్,ఎం రాజు, జె శేఖర్,వి.యోగి,ఏ శ్రీకాంత్,

## కొత్తూరు మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దుతాం
### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### రూ.కోటి 30 లక్షలతో ఐమాక్స్ లైట్లు,
### పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శంకర్




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి మే 05 :షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దుతానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీలో చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నగరాభివృద్ధి నిధుల నుండి రూ.80 లక్షలతో పార్క్ అభివృద్ధి పనులకు,రూ.50 లక్షలతో కొత్తూరు మునిసిపాలిటీలో ఐమాక్స్ లైట్ల పనులకు చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మునిసిపాలిటీ సాధారణ సమావేశంలో పాల్గొని పలు అభివృద్ధి పనులపై,మరియు వేసవి దృష్ట్యా త్రాగునీటి సమస్యలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎన్ బాలాజీ,వైస్ చైర్మన్ డోలి రవీందర్,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, మున్సిపల్ ఏఈ నరేష్,టౌన్ ప్లానింగ్ అధికారి హబీబున్నిసా, కౌన్సిలర్స్ పి మాధవి గోపాల్,సి



చంద్రకళ రాజేందర్ గౌడ్,కోస్గి శ్రీనివాస్,పి సోమ్లా నాయక్,జె అనిత శ్రీనివాస్,వి హేమ దేవేందర్ ముదిరాజ్,మాదారం నర్సింహా,బి ప్రసన్నలత యాదయ్య, సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్,మాజీ మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి,జంగ నరసింహ,కర్రోళ్ల సురేందర్,ఎమ్మె సత్తయ్య, ఆంజనేయులు గౌడ్,చిల్కమర్రి నరసింహ,తిగాపూర్ ఆంజనేయులు,అంజి నాయక్,నరసింహ గౌడ్,సుమన్,మునిసిపల్ మేనేజర్లు,సీనియర్ అసిస్టెంట్ లు,జూనియర్ అసిస్టెంట్ లు,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో
## మియాపూర్ లో చలివేంద్రం ప్రారంభం



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :చలివేంద్రం ప్రారంభం, నిర్వహణ అనేది సేవాభావాన్ని ప్రతిబింబించే గొప్ప కార్యక్రమం అని డీసీసీ అధ్యక్షులు చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అన్నారు.వేసవికాలంలో దాహంతో అల్లాడిపోతున్న ప్రజలకు చల్లని త్రాగునీరు అందించడం నిజమైన మానవత్వానికి ఉదాహరణ అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ మెయిన్ రోడు వద్ద మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, టి పి సి సి లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీసీసీ అధ్యక్షులు చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి జగదీశ్వర్ గౌడ్



ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు శ్రామిక శక్తి అవార్డు గ్రహీత నల్ల సంజీవరెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, నాయకులు ప్రభాకర్ రెడ్డి, వీరేందర్ గౌడ్ ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: ఈ వేసవి కాలంలో ప్రజలకు చల్లని త్రాగునీరు అందించడం ఒక గొప్ప సేవ.నీరు జీవం' అని మనం చెప్పుకుంటాం.ఆ జీవాన్ని కాపాడటానికి మనం చేస్తున్న ఈ చిన్న ప్రయత్నం ఎంతో విలువైనదని అన్నారు.ఈ చలివేంద్రం ద్వారా ప్రతి ఒక్కరికీ ఉచితంగా శుద్ధమైన నీరు అందించడం ద్వారా సమాజానికి సేవ చేయడం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు..ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు మోహనరెడ్డి, బి సి సంఘం ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భేరీ రాంచందర్ యాదవ్, ఆర్ కే సాయన్న, కంటేస్టెడ్ కార్పొరేటర్లు ఇలియాస్ షరీఫ్, బండారు మోహన్ ముదిరాజ్ , అట్టేపల్లి రాంప్రభు, రేపన్ బిక్షపతి, మహేందర్ ముదిరాజ్, గంగాధర్రావు , రాజన్, బి.ఎస్.ఎన్ కిషోర్, బి ఎస్ ఎన్ సాయి, మహ్మద్ ఖాజా, తాంద్ర రామచందర్ గౌడ్, దోర్నాల రవి కుమార్, వెంకట్ రెడ్డి, కట్ల శేఖర్ రెడ్డి, వెంకన్న, శ్రీహరి గౌడ్, కృష్ణ, నరేందర్ ముదిరాజ్, శేఖర్, పూజారి గిరయ్య, గోల్కొండ తిమ్మరాజు, మోదిన గిరి, బాబు, పులి భీమయ్య, ముద్దంగుల గిరి, గోల్కొండ శేఖర్, సాంబయ్య, నరేష్, జెరిపేటి ఈశ్వర్, గుంజ నగేశ్ , మల్లికార్జున రావు, మారుతీ రావు, ఆకుల లక్ష్మణ్, మన్నే సురేష్ ముదిరాజ్, విజయేంద్రసింగ్, విజయ్ ముదిరాజ్, సత్యం, శంకర్ నాయక్, దుర్గేష్ మహిళా నాయకురాలు లు బ్లాక్ అధ్యక్షులు ఉయ్యూరు శ్రీదేవి, సంగీత గౌడ్, శాంత, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వార్షికోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### రైతులు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయడం వలన అధిక లాభాలు
### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 05 :ప్రజా పాలనా,ప్రగతి ప్రణాళిక -రైతు వారోత్సవంలో భాగంగా నేడు లింగారెడ్డిగూడ పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయం నందు ఉద్యాన శాఖ ఆధ్వర్యం లో డివిజన్ స్థాయిలో ఉద్యాన పంటల సాగు మరియు ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు ..ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయడం వలన అధిక లాభాలు పొందవచ్చునని తెలిపారు. ఉద్యాన పంటలకి ఎక్కువగా ప్రాముఖ్యత ఇవ్వాలని ,సేంద్రీయ పద్ధతుల్లో రైతులు పంటలను పండించాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . డివిజన్ ఉద్యాన అధికారి హిమబిందు గారు మాట్లాడుతూ గత సంవత్సరం అమలు చేసిన పథకాలను మరియు లబ్ధిదారుల వివరాలను తెలియజేశారు .అలాగే ఈ సంవత్సరం ఉద్యాన శాఖలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకాలను వివరించారు ఆయిల్ ఫామ్ సాగు గురించి క్లుప్తంగా రైతులకు వివరించారు .ఈ కార్యక్రమంలో ఉద్యాన పరిశోధనా సంస్థ , ఉద్యాన విశ్వవిద్యాలయం, సెంట్రల్ సిల్క్ బోర్డ్ నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు వివిధ పంటల పైన రైతులకు అవగాహన కల్పించారు..వివిధ డ్రిప్ కంపెనీలు, కేతి ఫార్మ్స్ ,మన గ్రోమోర్ వారు తమ స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్, వివిధ మండలాల ఎంపీడీవోలు, ఏవోలు, ఏఈవోలు , హెచ్ వో లు రాజేష్ మరియు రుక్మిణి పాల్గొనడం జరిగింది..

## తమిళనాడులో రాజకీయ సంచలనం
### -- విజయ్ దళపతి ఘన విజయం



(నేటి శుభోదయ మహేశ్వరం మే 5:)డాక్టర్ జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్,డాక్టర్ బాబు జగజీవన్ రావ్, పెరియార్ రామస్వామి,ఛత్రపతి సాహు మహారాజ్,నారాయణ గురువు ఆశీస్సులతో తమిళనాడు రాజకీయాల్లో చారిత్రాత్మక మార్పు చోటుచేసుకుంది.దశాబ్దాలుగా డీఎంకే,అన్నా డీఎంకే పార్టీలకే మద్దతు ఇస్తూ వచ్చిన ప్రజలు ఈసారి విప్లవాత్మక నిర్ణయం తీసుకుని,బడుగు బలహీన వర్గాల నాయకుడు,పేదల బిడ్డగా గుర్తింపు పొందిన టీవీకే అధినేత విజయ్ దళపతికి ఘన విజయం అందించారు.ఈ విజయంపై పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ -- ఇది కేవలం ఒక నాయకుడి విజయం మాత్రమే కాకుండా,దేశవ్యాప్తంగా అణగారిన, దళిత,పీడిత వర్గాల రాజకీయ శక్తి పెరుగుదలకు నాంది అని పేర్కొన్నారు.ఎన్నో అవమానాలు,అడ్డంకులను అధిగమిస్తూ సామాజిక సేవలో ముందుండిన విజయ్ దళపతి విజయం,సమాన హక్కుల సాధనకు దారితీసే కీలక అడుగుగా అభివర్ణించారు.రావుగళ్ళ బాబు మాదిగఎం.ఎస్.పీ జిల్లా అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా

## క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన
## బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 05 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని ఫరూఖ్ నగర్ మండలం హాజిపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ ఇస్నాతి గంగాధర్ ఆధ్వర్యంలో హాజిపల్లి ప్రీమియం లీగ్ 2 క్రికెట్ టౌర్నమెంట్ నిర్వహించడం జరిగింది.ఈ క్రికెట్ పోటీలు ముగింపు సందర్భంగా

క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రధానోత్సవానికి బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఇస్నాతి శ్రీనివాస్ హాజరై బహుమతులు మరియు క్యాష్ ప్రైజ్ ప్రధానం చేయడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువతకు చదువుతోపాటు క్రీడలు కూడ ఎంతో అవసరం అని అన్నారు. క్రీడలు ఆనందం, ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక బలాన్ని చేకూరస్తాయని అన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న ఉపసర్పంచ్ గంగాధర్ ను విష్ణువర్ధన్ రెడ్డి గారు అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చించొటి కుమార్, శశిధర్, నవీన్, రాజు, హరినాథ్, విష్ణు, నరేందర్, రాఘవేందర్, అంజి, మహేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..

## షాద్ నగర్ కు టీఆర్ఎస్ కవిత రాక..!


షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 05 :తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీని స్థాపించిన తర్వాత ఆ పార్టీ అధినేత్రి, ఉద్యమ నాయకురాలు కల్వకుంట్ల కవిత పాలమూరు గడ్డ మీది నుంచే రాజకీయంగా మొదటి అడుగు వేయనున్నారని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ స్థాపించిన తర్వాత జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు తీసుకుని ముందుకు సాగుతానని ప్రకటించిన కల్వకుంట్ల కవితమ్మ అన్నట్టుగానే ఈనెల 8న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి కృష్ణా జలాల సాధనకు శంఖారావం పూరించనున్నారని అన్నారు. 8న ఉదయం జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని కవితమ్మ అదే రోజు సాయంత్రం పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్టులో ప్రతిపాదించిన కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సమీపంలోని చౌదరిగూడెం వద్ద నిర్వహించే సభలో పాల్గొని ప్రసంగిస్తారు అని తెలియజేశారు.తెలంగాణ రాక్షన సేన (టీఆర్ఎస్) పార్టీ స్థాపించిన తర్వాత తన మొదటి ప్రాధాన్యతగా కృష్ణా జలాల సాధనకు శ్రీకారం చుట్టారని. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకుని 12 ఏళ్లు గడిచిన తర్వాత కూడా కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ వెనుకబడి ఉండటానికి పాలకుల లోపభూయిష్ట విధానాలే కారణమని పలు వేదికలపై నుంచి కవితమ్మ స్పష్టం చేశారని అన్నారు. కృష్ణా, గోదావరి నీళ్లను సమర్థవంతంగా వినియోగించుకుంటూ మన బీళ్లకు మళ్లించుకునేందుకు తమ వద్ద స్పష్టమైన విధానాలు ఉన్నాయని కూడా వారు ప్రకటించారు. ఈ క్రమంలోనే కృష్ణా నీళ్ల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ ప్రకటించే దిశగా అడుగులు వేస్తున్నారు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదట శంకుస్థాపన చేసిన పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్టు 11 ఏళ్లు గడిచిన తర్వాత కూడా 50 పనులు పూర్తి చేయకపోవడంపై "జనంబాట" కార్యక్రమంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి ప్రాజెక్టుకు సత్వర అనుమతులు సాధించడంతో పాటు పనులు వేగంగా పూర్తి చేయించడానికి ఉద్యమ ప్రణాళిక ప్రకటించే దిశగా కవిత్మ అడుగులు వేస్తున్నారని తెలంగాణకు హక్కుగా దక్కే ప్రతి చుక్క నీటిని మన బీడు భూములకు మళ్లించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు అని పాండురంగా రెడ్డి అన్నారు.

## వర్జీనియా పొగాకు రైతులకు
## గిట్టు బాటు ధర కల్పించాలని నేడు ధర్నా..,!
### - ఛలో దేవరపల్లికి తరలి రండి... కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..!
### - రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పిలుపు



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం ఎదుట బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే ధర్నా కార్యక్ర మానికి తరలిరావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, రాజానగరం మాజీ శాసనసభ్యుడు జక్కంపూడి రాజా పిలుపు నిచ్చారు.జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వ హించే ఈ ధర్నాకు పొగా కు రైతులతోపాటు, వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాల ని ఆయన కోరారు.వర్జీనియా పొగాకు రైతు లకు గిట్టుబాటు ధర కల్పించాలని, పొగాకు కొనుగోళ్ళను వేగవంతం చేయాలని, నల్ల రేగడి భూముల్లో పండించే పొగాకు కొనుగోలులను తక్షణం ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందో ళన చేపట్టామన్నారు.బుధవారం ఉదయం 9 గంటలకు రాజమహేంద్రవరం ప్రకాష్ నగర్ లోని కార్తికేయ అపార్ట్మెంట్ వద్ద ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి వెళ్లనున్నట్లు జక్కంపూడి రాజా తెలిపారు.జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మాజీ హోం మంత్రి తానేటి వనిత, జిల్లాలోని ఇతర నియోజక వర్గ పార్టీ సమన్వయ కర్త లు, ముఖ్య నాయకులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. వర్జీనియా పొగాకు రైతులకు ప్రభు త్వం న్యాయం చేసేంతవర కు వైఎస్ఆర్సిపి పోరాటం సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## "యూఎస్ఏ బయలుదేరి
## వెళ్లిన వైసిపి కో-ఆర్డినేటర్ వడ్డిరఘురామ్"



తాడేపల్లిగూడెం మే 5 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ) తాడేపల్లిగూడెం వైసీపీ ఇన్చార్జ్ వడ్డీ రఘురాం నాయుడు ఖూరా (అమెరికా) బయలుదేరు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుమారుని వద్దకు వ్యక్తిగత పనుల నిమిత్తం మంగళవారం బయలుదేరి వెళుతున్నానని ఆయన తెలిపారు. 5.5.26 నుండి 20.5.26 వరకు స్థానికంగా అందుబాటులో ఉండనని కార్యకర్తలు, నాయకులు ఈ విషయంగమనించవలసినది తెలియజేశారు. ఈ సందర్భంగాస్థానిక పార్టి ఆఫీస్ నందు కార్యాలయ సిబ్బంది, మరియు నాయకులు అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## "సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పేషెంట్ కు యశోద
## హాస్పిటల్ కు వెళ్లి అందించిన జనసేన నాయకులు"



తాడేపల్లిగూడెం మే 5 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: తాడేపల్లిగూడెం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ "బొలిశెట్టి శ్రీనివాస్" ఆదేశాల మేరకు స్థానిక 9 వ వార్డులో నివసిస్తున్న నరమామిడి బుల్లెమ్మ కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 50,534/-రూపాయలు వచ్చింది. బుల్లమ్మ ఇంటి దగ్గర అందుబాటులో లేని కారణంగా యశోద హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న విషయం జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లిన కాశి విషయం తెలుసుకుని ఆస్పత్రికి వెళ్లారు. కాశి తో పాటు ఐతీ. రవికుమార్, 9 వ వార్డు జనసేన ఇంచార్జ్ వాకా నాని, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దస్తగిరి సమక్షంలో ఆ చెక్కును వారికి స్వయంగా అందజేయడం జరిగింది. అంతేకాకుండా స్వయంగా ఎమ్మెల్యే యశోద హాస్పిటల్ డాక్టర్ రవికుమార్ ఫోన్ చేసి, పేషెంట్ యొక్క యోగక్షేమాలు తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ ను ఆదేశించారు.మాలాంటి పేదవారి కి న్యాయం చేస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బుల్లెమ్మ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు హాస్పటల్కి వచ్చిన జనసేన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈ రిజిస్ట్రార్ కార్యాలయంలో దళారులదే రాజ్యం
### బూర్గంపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో లంచావతారం



మ్యారేజ్ రిజిస్ట్రేషన్ కు కూడా వేలలో వసూలు ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దళారులదే రాజ్యం అంటూ నిట్టూర్పులు వినిపిస్తున్నాయి. బూర్గంపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో లంచావతారం తో బెంబేలెత్తుతున్నారు. మ్యారేజ్ రిజిస్ట్రేషన్ కు కూడా వేలలో వసూలు చేస్తున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దళారుల వ్యవస్థ రాజ్యం ఏలుతున్నారు. మ్యారేజ్ రిజిస్ట్రేషన్ కి వచ్చిన అమాయకుల నుంచి రూ నాలుగు వేల నుంచి పది వేల రూపాయల మేర వసూళ్లు చేస్తున్నారు. ఈ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో గతంలో ఏసిబి అధికారులు దాడులు చేసిన అక్కడ పని చేసే అధికారులు, స్పందించి విధుల్లో ఎలాంటి మార్పు రాకపోవటం శోచనీయం. మరోవైపు రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఇన్ చార్జి రిజిస్ట్రార్ పేరుతో కార్యాలయానికి శని ప్రభావం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడికి ఎవరు ఇన్ చార్జి రిజిస్ట్రార్ గా వచ్చిన ప్రతి ఒక్కరూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇక్కడ రిజిస్ట్రేషన్ పేరుతో వేల రూపాయల ఆదాయం వస్తుంది అనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. పర్మనెంట్ రిజిస్ట్రార్ ను నియమించిక పోవడం శోచనీయం. ఈ శాఖకు చెందిన రాష్ట్ర మంత్రి ఖమ్మం జిల్లాలో గల పాలేరు నియోజక వర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వం వహిస్తున్న ఆయన సొంత జిల్లాలోనే అక్రమాలు జరగడం పట్ల తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు. కనీసం ఆ శాఖలో జరుగుతున్న అక్రమాలను నిరోధించేందుకు ఏనాడు కూడా చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో గల బూర్గంపాడు, వైరా, కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లందు, కూసుమంచి, మధిర తదతర కార్యాలయాల్లో దళారులదే రాజ్యం ఏలుతున్నారు అనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇంతా జరిగిన కనీసం చర్యలకు పూనుకుంటారని ఎంతో ఆశతో ఎదురుచూసిన అటువైపు చర్యలు తీసుకోక పోవడం పట్ల తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు. ఒకొక్క కార్యాలయంలో పని చేసే అధికారి రోజు వారిగా ఎంత సంపాదన ఉంటుందో లెక్కలతో సహా మొత్తంగా బయటకు వచ్చే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. ఈ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కార్యాలయాలపై ఏసిబి అధికారులు సైతం దృష్టి సారించి నిఘా ఉంచి పరిశీలన చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ అవినీతి నిరోధక శాఖ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## "ప్రతిభ పురస్కారం అందుకున్న విద్యార్థి"




తాడేపల్లిగూడెం మే 5 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: పీఎం శ్రీ ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్

పాఠశాల కడకట్ల తాడేపల్లిగూడెం డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పెద్దతాడేపల్లి,తాడేపల్లిగూడెం కు చెందిన విద్యార్థి పి. మనోజ్ కుమార్ పదవ తరగతిలో 574/600 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా నిర్వహించిన కార్యక్రమంలో "ప్రతిభ పురస్కారం" అందుకున్నారు.ఈ కార్యక్రమం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించబడింది. పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన రాజ, దీజ వెల్ఫేర్ విద్యార్థులను సన్మానించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి, వారి భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకొని మార్గదర్శనం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారికి స్ఫూర్తిని నింపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మనోజ్ కుమార్ తన ప్రతిభతో పురస్కారం అందుకొని పాఠశాలలకు గౌరవం తీసుకువచ్చాడు. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ ఎన్. భారతి, ప్రిన్సిపాల్ బి. రాజారావు, వైస్ ప్రిన్సిపాల్ బి. ప్రతాప్, ఉపాధ్యాయులు ఆనంద్, కృష్ణ, బలరాం, బాలాజీ, విజయరాజు, ప్రసాద్, కరుణాకర్ తదితరులు అభినందనలు తెలిపారు.అలాగే పేరెంట్స్ కమిటీ చైర్మన్ కె. ప్రకాష్ కుమార్, వైస్ చైర్మన్ శ్రీమతి ఇందిర విద్యార్థిని అభినందిస్తూ ఆయనకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారు తెలిపారు. .

## మంగళగిరికి గోల్డ్, సిల్వర్
## మెడల్స్ సాధించిన కవల సోదరీమణులు




మంగళగిరి మే 5 (నేటి శుభోదయం) మంగళగిరి మండలం చినకాకాని గ్రామానికి చెందిన కవల సోదరీమణులు కేసనం తులసి, కేసనం తేజశ్రీ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచి మంగళగిరి ప్రాంతానికి గౌరవం తీసుకువచ్చారు. ఇటీవల ఏప్రిల్ 29, 30 తేదీలలో తిరుపతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టేక్వాండో అండర్-14 విభాగ పోటీలలో తులసి గోల్డ్ మెడల్ సాధించగా, తేజశ్రీ సిల్వర్ మెడల్ను కైవసం చేసుకుంది.ఈ విజయంతో ఈ చిన్నారులు జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందారు. త్వరలో తమిళనాడులో నిర్వహించనున్న జాతీయస్థాయి టేక్వాండో పోటీలలో పాల్గొనేందుకు వీరు అర్హత సాధించారు.చిన్న వయసులోనే క్రీడల్లో రాణిస్తున్న ఈ బాలికలను తల్లిదండ్రులు ప్రోత్సహించడం అభినందనీయమని స్థానికులు తెలిపారు. చినకాకాని, రత్నాలుచెరువు గ్రామాల ప్రజలు చిన్నారులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మంగళగిరికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## బెంగాల్‌కు పరిశీలకుడిగా అమిత్ షా.. అస్సాంకు జెపి నడ్డాను నియమించిన బిజెపి



న్యూఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలలో బిజెపి ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వ ఏర్పాటుకు కేంద్ర పరిశీలకుడుగా బెంగాల్ కు అమిత్ షాను, సహ పరిశీలకుడిగా ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝిని బిజెపి అధిష్టానం నియమించింది. అలాగే అస్సాంకు జెపి నడ్డాను, సహ పరిశీలకుడిగా హర్యానా సిఎం నయాబ్ సింగ్ సైని నియమించింది. బెంగాల్లో బిజెపి ఎమ్మెల్యేలు, అగ్రనేతలు అమిత్ షాను, మోహన్ చరణ్ తో సమావేశమై.. శాసనసభాపక్ష నేతను ఎన్నుకోనున్నారు. ఇప్పటికే సిఎం రేసులో సువేందు అధికారి ఉన్నారు. బెంగాల్ సిఎం మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించిన రికార్డు ఆయనది. బహుశా బిజెపి ఆయనకే సిఎం పదవి కట్టబెట్టనున్నారని ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఇక అస్సాంలో నడ్డాతో, సహపరిశీలకుడిగా నయాబ్ సింగ్ సై ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షిస్తారు. ఇప్పటికే సిఎం పదవిలో ఉన్న హిమంతబిశ్వ శర్మ బహుశా అదే పదవిలో కొనసాగే అవకాశం ఉంది.

## ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తోన్న బిజెపి : కేజ్రీవాల్




న్యూఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్, అస్సాంలో బిజెపి భారీ మెజార్టీ సాధించింది. ఈ నేపథ్యంలో బిజెపిపై ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ధ్వజమెత్తారు. బిజెపి ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేసి హత్య చేస్తోందని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. బిజెపి తన ప్రత్యర్థులను బలహీనపరిచేందుకు ఓటర్ల తొలగింపు వంటి ఎత్తునుడలను ఉపయోగిస్తోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే ఇప్పుడు పశ్చిమ బెంగాల్‌లో కూడా బిజెపి అలాంటి ఎత్తుగడలనే ఉపయోగించి భారీ మెజార్టీ సాధించిందని ఆయన ఆరోపించారు. బిజెపి ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేసి హత్య చేసిన తీరు పరిశీలిస్తే.. గత మూడు నాలుగు నెలలుగా బెంగాల్‌పైనే బిజెపి దృష్టి. బెంగాల్‌లో ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల తొలగింపు వంటి ప్రక్రియలను మనం చూస్తూనే ఉన్నాం. బీహార్, మహారాష్ట్ర కూడా ఇదే మాదిరి ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల తొలగింపు జరిగింది. అక్కడ విజయాలను సాధించింది. ఢిల్లీలో నా సొంత నియోజకవర్గంలో కూడా ఇదే జరిగింది. నేను జైలుకి వెళ్లకముందు అక్కడ 1,48,000 ఓట్లు ఉంటే.. నేను జైలు నుంచి వచ్చిన తర్వాత 1,06,000 ఓట్లే ఉన్నాయి. కేవలం ఆరు నెలల్లో 42 వేల ఓట్లను తొలగించారు. గతసారి నేను 30 వేల ఓట్ల తేడాతో గెలిచాను. 42 వేల ఓట్లు తొలగిస్తే.. కేవలం 2025 ఎన్నికల్లో మూడు వేల ఓట్లతో ఓడిపోయాను. బిజెపి ఇలా వ్యవహరిస్తుంటే ఎవరైనా ఎలా గెలవగలరు? ఓట్లన్నీ రద్దు చేస్తుంటే ఏమీ మిగలదు. ఇదే గందరగోళం దేశవ్యాప్తంగా కొనసాగుతుంది. అందుకే నేడు ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉంది అని కేజ్రీవాల్ అన్నారు.

## టివికెతో చర్చలు జరపనున్న కాంగ్రెస్



చెన్నై : తమిళనాడులో టివికె పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. 108 స్థానాల్లో గెలిచినప్పటికీ మెజార్టీ మార్క్‌కు 10 సీట్లు తక్కువగా ఉన్నాయి. దీంతో ఏదో ఒకపార్టీతో టివికె జతకట్టాలి. ఈ నేపథ్యంలో టివికెతో పొత్తుపెట్టుకోవడానికి కాంగ్రెస్ సిద్ధమైంది. ఈ మేరకు సంకేతాన్ని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్ వెల్లడించారు. టివికెతో కాంగ్రెస్‌తో చర్చలు జరుపుతుందని ఆయన మంగళవారం మీడియాకు లీకేజీలిచ్చారు. కాగా, కె.సి వేణుగోపాల్ అలప్పుజాలో మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ ఎన్నికల్లో డిఎంకెతో కలిసి మేం పోటీ చేశాం. కానీ ఇప్పుడు తమిళనాడులో కొత్త పరిస్తితి తలెత్తింది. ఈ సమయంలో కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల అనంతరం తలెత్తిన పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని తదనుగుణంగా నిర్ణయం తీసుకుంటుంది' అని ఆయన అన్నారు.


## ప్రయాణీకుల పడవలపై అమెరికా సైన్యం దాడి



టెహ్రాన్ : సోమవారం హోర్ముజ్ జలసంధిలో ప్రయాణీకుల పడవలపై అమెరికా సైన్యం దాడి చేసింది. ఈ దాడిలో పడవలో ఉన్న ఐదుగురు ప్రయాణీకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని ఇరాన్ సైన్యం ఖండించింది. అయితే ఇరాన్ సైన్యం ఆరోపిస్తున్నట్లుగా ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి)కు చెందిన పడవలపై కాకుండా, ప్రయాణీకుల పడవల పైనే తమ సైన్యం దాడులు జరిపిందని అమెరికా సైన్యం వెల్లడించింది. కాగా, హోర్ముజ్ జలసంధి నుండి చిక్కుకుపోయిన నౌకలను బయటకు తీసుకువచ్చే అమెరికా మిషన్‌కు ఆటంకం కలిగించడానికి ప్రయత్నించిన ఆరు ఐఆర్‌జిసి నౌకలను సెంట్రల్ కమాండ్ దళాలు ముంచివేశాయని సోమవారం అమెరికా సైన్యపు కమాండర్ చెప్పిన మాటలకు.. మంగళవారం అమెరికా సైన్యం ఐఆర్‌జిసి నౌకలపై కాకుండా.. కేవలం ప్రయాణీకుల పడవలపైనే దాడి చేశామని చెప్పిన మాటలు వాస్తవ విరుద్ధంగా ఉండడం గమనార్హం. అయితే సైన్యపు కమాండర్ ఆరు ఐఆర్‌జిసి నౌకలని చెబితే.. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏడు పడవలని చెప్పారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ తాజాగా 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' పేరుతో సోమవారం కొత్త ప్లాన్ ను ప్రకటించారు. యుద్ధ కారణంగా హర్మూజ్ జలసంధిలో చిక్కుకున్న ఓడలను ఈ ప్లాన్ కింద అమెరికా నేవీ సురక్షితంగా బయటకు తీసుకొస్తుందని ట్రంప్ తెలిపారు. అయితే ఈ ప్రాజెక్ట్ ఫ్రీడమ్ పేరుతో మరోరకంగా ఇరాన్ నౌకలపై అమెరికా సైన్యం దాడులకు దిగుతోంది. ట్రంప్ ఏప్రిల్ 8వ తేదీన కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి స్వస్థి పలికి... మళ్లీ యుద్ధానికి తెరతీశారని తెలుస్తోంది. మరోవైపు ఈ ఘటనపై ఇరాన్ దర్యాప్తు ప్రారంభించింది. ఐఆర్‌జిసి నౌకల్లో దేనికీ దెబ్బ తగలనప్పటికీ, సోమవారం ఒమన్ తీరంలోని ఖసాబ్ నుండి ఇరాన్ తీరానికి ప్రయాణికులతో వెళ్తున్న రెండు చిన్న పడవలపై అమెరికా దళాలు దాడి చేశాయని దర్యాప్తులో తేలిందని ఇరాన్ ప్రభుత్వ ప్రసార సంస్థ ఐఆర్ఐబి పేర్కొంది. అమెరికా సైన్యం చేసిన దాడిలో పడవలు ధ్వసంమయ్యాయి. ఐదుగురు మృతి చెందారని ఇరాన్ సైన్యపు కమాండర్ తెలిపారు. ఈ నేరానికి అమెరికా జవాబుదారీగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే దీనికి అమెరికా సైన్యం నుంచి తక్షణమే స్పందన రాలేదు.

# భద్రంగుండేనా..!

### దేశంలోని మొత్తం అనారోగ్య సమస్యల్లో హృద్రోగ వాటానే అధికం వెయ్యి మందిలో 152 మందికి అనారోగ్య సమస్యలు సమస్యల్లో 25.6 శాతం వాటాతో మొదటి స్థానంలో గుండె జబ్బులు 30 నుంచి 44 ఏళ్ల వారిలో 15.3 శాతం, 45 నుంచి 59 ఏళ్ల వారిలో 30 శాతం వాటా నేషనల్ శాంపిల్ సర్వే – 80లో వెల్లడి



అమరావతి: మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లతో ప్రజల్లో రోజురోజుకు అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా గుండె జబ్బుల ముప్పు మరింత తీవ్రతరం అవుతోంది. ఒకప్పుడు 60 ఏళ్లు పైబడిన వృద్ధుల్లో సంభవించే గుండె జబ్బులు ఇప్పుడు పాఠశాల విద్యార్థులు, యువకుల్లోనూ అధికం అవుతున్నాయి. 2022--23లో దేశంలోని ప్రతి వెయ్యి మందిలో 131 మంది అనారోగ్య సమస్యలతో సతమతం అవుతుండగా 2025 నాటికి ఆ సంఖ్య 152కు పెరిగింది. మొత్తం రోగాల్లో గుండె జబ్బుల వాటానే అధికం. ఈ అంశం ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నేషనల్ శాంపిల్ సర్వే(ఎన్ఎస్ఎస్)--80వ నివేదికలో వెల్లడైంది. 2025 జనవరి--డిసెంబర్ మధ్య దేశ వ్యాప్తంగా నిర్వహించిన సర్వే ప్రకారం నమోదవుతున్న మొత్తం వ్యాధుల్లో 25.6 శాతం వాటాతో గుండె జబ్బులే ప్రథమ స్థానంలో ఉన్నాయి.

### ఏడేళ్లలో మూడు రెట్లు పెరుగుదల

దేశంలోని 60 ఏళ్లు పైబడిన వృద్ధుల్లో గుండె జబ్బులు ముప్పే అధికంగా ఉంది. వృద్ధుల్లో నమోదవుతున్న మొత్తం జబ్బుల్లో హృద్రోగ సమస్యల వాటా 37.8 శాతం ఉంది. ఇక 15 నుంచి 44 ఏళ్ల యువత, మధ్యవయస్న?కల్లో మధుమేహం, థైరాయిడ్, ఊబకాయం వంటి మెటబాలిక్, ఇన్‌ఫెక్షన్ల అనంతరం గుండె జబ్బుల ముప్పు ఎక్కువగా ఉందని స్పష్టమైంది. 30 నుంచి 44 ఏళ్ల వారిలో 15.3 శాతం వాటాతో గుండె సమస్యలు మూడో స్థానంలో ఉన్నాయి. 45--59 ఏళ్ల వారిలో 30.1 శాతంతో రెండో ప్రధాన అనారోగ్య సమస్యగా కనిపిస్తోంది. 2017--18లో చేపట్టిన ఎన్ఎస్ఎస్ సమయంలో ప్రతి లక్ష మందిలో 1333 మంది గుండె సమస్యలతో బాధపడుతున్నట్టుగా వెల్లడించగా, 2025 నాటికి వారి సంఖ్య 3,891కు పెరిగింది. ఈ లెక్కన పరిశీలిస్తే గుండె జబ్బుల సమస్యలు ఏడేళ్లలో మూడు రెట్లు పెరిగినట్టు తేటతెల్లమవుతోంది. ఇంత వేగంగా సమస్య పెరగడమంటే ఇది సైలెంట్ ఎపిడెమిక్ అని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. అంటు వ్యాధుల కంటే వేగంగా జీవనశైలి వ్యాధులు వ్యాపిస్తున్నాయని, ఇది దేశానికి పెద్ద ఆరోగ్య సవాలని స్పష్టం చేస్తున్నారు. గుండె జబ్బుల బారినపడకుండా ప్రజలు ముందు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

## దీదీ పతనానికి కారణాలెన్నో..

### తృణమూల్ కాంగ్రెస్‌పై వెల్లువెత్తిన ప్రజా వ్యతిరేకత దూరమైన హిందూ ఓటు బ్యాంకు ఎస్ఐఆర్‌తో 90 లక్షల ఓట్లు తొలగింపు కూడా కారణమైంది



పశ్చిమ బెంగాల్ ప్రజలతో దీదీ(అక్క) అని ఆప్యాయంగా పిలిపించుకున్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత మమతా బెనర్జీ రాజకీయంగా సంచలనాలకు మారుపేరు. కరడుగట్టిన కమ్యూనిస్టులకే చుక్కలు చూపించిన నాయకురాలిగా 15 ఏళ్లపాటు అప్రతిహతంగా పాలన సాగించారు. వరుసగా నాలుగోసారి విజయంపై కన్నేసినప్పటికీ ఆశలు నెరవేరలేదు. దీదీని బెంగాల్ ప్రజలు తిరస్కరించారు. మరోసారి ఆమె పాలనను కోరుకోవడం లేదని తేల్చేశారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి పట్టంగట్టారు. మమతా బెనర్జీ పార్టీ పరాజయానికి ఎన్నో కారణాలు కనిపిస్తున్నాయి. వాటిలో ప్రధానమైనవి ప్రభుత్వంపై వెల్లువెత్తిన వ్యతిరేకత. అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోవడం, కుంభకోణాలు, మహిళలపై అఘాయిత్యాలు, కట్ మనీ సంస్కృతి, అధికార పార్టీ నాయకుల అరాచకాలను ప్రజలు సహించలేకపోయారు. మరోవైపు హిందూ ఓటు బ్యాంకు దూరం కావడం దీదీ కొంప ముంచింది. 71 ఏళ్ల మమతా బెనర్జీ ఈ ఎన్నికల్లో సర్వశక్తులూ ఒడ్డి పోరాటం సాగించారు. అన్ని స్థానాలకూ తానే అభ్యర్థినని చెప్పుకోగా ప్రజలు అంగీకరించలేదు. ప్రభుత్వంలో, పార్టీలో మేనల్లుడు అభిషేక్ బెనర్జీ మితిమీరిన పెత్తనం మేనత్త ఓటమికి మరో ముఖ్య కారణమైందని సొంత పార్టీ నేతలే ఆక్షేపిస్తున్నారు. భవానీపూర్‌లో సోమవారం ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రానికి వచ్చిన అభిషేక్ బెనర్జీని చూసిన బీజేపీ కార్యకర్తలు గట్టిగా నినాదాలు చేశారు. చోర్, చోర్(దొంగ, దొంగ) అంటూ నిందించారు.

### ప్రజల్లో ప్రబలిన అసంతృప్తి

బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) పేరిట మమతా బెనర్జీకి అతిపెద్దసవాలు ఎదురైంది. ఎస్ఐఆర్ కింద రాష్ట్రంలో దాదాపు 90 లక్షల ఓట్లను ఎన్నికల సంఘం తొలగించింది. ఎస్ఐఆర్ పేరిట ఓట్ల చోరీ జరుగుతోందని, తమ మద్దతుదార్ల ఓట్లను కుట్రపూరితంగా తొలగిస్తున్నారని మమతా బెనర్జీ గగ్గోలు పెట్టినప్పటికీ ఎలాంటి ఉపయోగం లేకుండాపోయింది. ఆఖరికి సుప్రీంకోర్టును ఆశ్రయించినా ఊరట దక్కలేదు. తొలగింపునకు గురైన ఓటర్లలో చాలామంది తృణమూల్ కాంగ్రెస్ మద్దతుదార్లేనని తెలుస్తోంది. 2011 నుంచి నిరాటంకంగా అధికారంలో కొనసాగుతున్న దీదీపై సహజంగానే ప్రజా వ్యతిరేకత పెరిగింది. ఒకప్పుడు పారిశ్రామిక రాజధానిగా వెలుగొందిన బెంగాల్‌లో పరిశ్రమలు మూతపడడం, నిరుద్యోగం పెరిగిపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగించాయి. ప్రధానంగా యువత విరక్తి చెందింది. ఉద్యోగాలు, ఉపాధి కోసం పరాయి రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి రావడం వారిని కుంగదీసింది. దాంతో ఎన్నికల్లో టీఎంసీకి వ్యతిరేకంగా తీర్పు చెప్పారు.

### దెబ్బతీసిన మైనార్టీ సంతుష్టీకరణ

2011లో మమతా బెనర్జీ కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని గెలిచారు. ముఖ్యమంత్రి అయ్యారు. తర్వాత కొద్దికాలానికే కాంగ్రెస్‌ను అణచివేసేందుకు ప్రయతి?నంచారు. తృణమూల్ కాంగ్రెస్‌లో చేరాలంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఒత్తిడి పెంచారు. దాంతో కాంగ్రెస్ పార్టీ మమతా బెనర్జీకి దూరమై, కమ్యూనిస్టులకు దగ్గరయ్యింది. దీదీ పతనానికి అడుగులు అప్పుడే పడ్డాయని విశ్లేషకులు చెబుతున్నారు. మైనార్టీల సంతుష్టీకరణ రాజకీయాలను దీదీ నమ్ముకున్నారు. ఈ అంశాన్ని బీజేపీ అస్త్రంగా వాడుకుంది. దీదీ హిందువుల వ్యతిరేకి అంటూ ఉధృతంగా ప్రచారం చేసింది. చొరబాటుదార్లను తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ముద్దు చేస్తోందని ఆరోపించింది. కేంద్రం తీసుకొచ్చిన ఎన్ఆర్‌సీ, సీఏఏను మమతా బెనర్జీ తీవ్రంగా వ్యతిరేకించారు. బీజేపీ పాలిత ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ)ని అమలు చేయడాన్ని తప్పుపట్టారు. ఇవన్నీ ఆమెను హిందూ వ్యతిరేకిగా ముద్రవేశాయి. ఫలితంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది.

# ఓటర్లు చాటుతున్నదేమిటి?



ప్రజలేమనుకుంటున్నారో పట్టకుండా స్వోత్కర్షలతో, ప్రచారార్భాటాలతో పొద్దుపుచ్చే అధికార పార్టీలకు ఓటర్లు గుణపాఠం నేర్పారు. సోమవారం ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది మొదలు బెంగాల్‌లో బీజేపీ అప్రహతిహతంగా దూసుకెళ్లి, డబుల్ సెంచరీ ఖాయం చేసుకుంది. ఆ పార్టీకి 208 రాగా, టీఎంసీ 79 దగ్గర ఆగిపోయింది. ఆ రాష్ట్రంలో మూడు దఫాలు విజయకేతనం ఎగరేసి అధికారంలో కొనసాగిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సొంత నియోజకవర్గం భవానీ పూర్‌లో గెలుపోటముల మధ్య ఊగిసలాడుతూ ఉత్కంఠ రేపారు. మెజారిటీ క్రమేపీ కోల్పోతూ చివరకు ఓడారు. అటు తమిళనాడులో వరసగా రెండుసార్లు అధికార పీఠం కైవసం చేసుకున్న డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా తమిళ హీరో విజయ్ కొత్తగా స్థాపించిన తమిళ వెట్రి కళగం(టీవీకే) ప్రభంజనం ముందు నిలబడ లేకపోయారు. బెంగాల్‌లో మమత మాదిరే ఓటమిపాలయ్యారు. ఆయన కుమారుడు, ఉపముఖ్యమంత్రి ఉదయనిధి గెలుపు ఉన్నంతలో ఊరట. కేరళలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ కూటమిపై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతి రేకతను కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ సొమ్ముచేసుకోగలిగింది. అస్సాంలో బీజేపీ, పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి విజేతలుగా నిలిచాయి. అయితే కర్ణాటక మినహా దక్షిణాదిలో మరే రాష్ట్రంలోనూ పాగావేయని బీజేపీని కేరళ, తమినాడు మళ్లీ నిరాశ పరిచాయని చెప్పాలి. తృణమూల్ పాలన అధ్వాన్నంగా ఉన్నదని సంకేతాలు వస్తూనే ఉన్నాయి. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా... అంతకుమించి అవినీతి, దౌర్జన్యం కట్టుదాటాయి. జనంనుంచి వసూలు చేసిన లంచాల సొమ్ము తక్షణమే వెనక్కివ్వాలంటూ 2019లో మమత సొంత పార్టీ నేతలకు బహిరంగంగా అల్టిమేటం ఇవ్వటం పెను సంచలనం. ఆ పిలుపు ఫలించింది. జనం సైతం పార్టీలో అవినీతిపరులకూ, ఆమెకూ మధ్య విభజన రేఖ గీసుకున్నారు. కానీ ఆపై అవినీతిని ఆమె చూసీచూడనట్టు వదిలేశారు. దాని పర్యవసానమే ఈ ఫలితాలు. బెంగాల్‌లో ఎన్నికల సంఘం(ఈసీ) ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఓవరాక్షన్ చేయపోయినా కొంత అటూ ఇటూగా ఇవే ఫలితాలొచ్చేవి. జాబితాలకు కోతలు పెట్టడం లేదా కొత్త పేర్లు చేర్చడం అనే రెండు ప్రక్రియల్లోనూ తనది అసమర్థతే నని ఈసీ నిరూపించుకుంది. ఏదో యుద్ధం జరుగుతున్నదన్న స్థాయిలో రెండున్నర లక్షలమంది భద్రతా బలగాలను దించటంవల్లా, 91 లక్షలమంది ఓట్ల తొలగింపువల్లా దేశానికి అప్రతిష్ఠ మిగిలింది. కేరళలో యూడీఎఫ్ 100కు పైగా స్థానాలు తన ఖాతాలో వేసుకుంది. 44 యేళ్ల తర్వాత అధికారంలోవున్న పార్టీ తొలిసారి వరసగా రెండుసార్లు గెలిచిన రికార్డు దక్కించుకుని గత ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ అందరినీ ఆశ్చర్యపరిచింది. బహుశా పార్టీలో అసమ్మతి లేనట్టయితే, అవినీతి ఆరోపణలు రానట్టయితే ఈ రికార్డు కూడా బద్దలయ్యేది. కానీ రెబెల్స్ బెడదతో సీపీఎం ఆ అదృష్టాన్ని చేజార్చుకుంది. స్వతంత్రులుగా బరిలోకి దిగి యూడీఎఫ్ మద్దతుపొంది గెలిచిన ముగ్గురూ పార్టీ శ్రేణుల్లో అంతర్గతంగా ఉన్న అసంతృప్తికి అద్దంపట్టారు. రెబెల్స్ లేవనెత్తిన అంశాలు ప్రభుత్వ పని తీరును ప్రశ్నార్థకం చేశాయి. 1957లో దేశంలోనే తొలిసారి వామపక్ష ప్రభుత్వం ఆవిర్భవించటానికి దోహద పడిన రాష్ట్రమే దానికి చరమగీతం పాడటం గమనార్హం. ప్రస్తుతం దేశంలో మరెక్కడా వామపక్షాలు అధికారంలో లేవు సరిగదా... అత్తెసరు స్థానాలతో అవి వెలవెలబోతు న్నాయి. వచ్చేసారైనా కేరళ మళ్లీ ఆదరిస్తుందా అన్నది ప్రశ్నార్థకం. అయితే ఎన్నికల్లో గెలుపు వేరు, పాలన వేరు. భావోద్వేగాల ఆసరాతోనో, ఆల్ ఫ్రీ వాగ్దానాలతోనో అధికారం దక్కించుకోవచ్చు. కానీ ప్రజల ఆకాంక్షలు తీర్చటం, సమర్థవంతమైన పాలన అందించటం ఆ గెలుపంత సులభం కాదు. ఈ సంగతిని కొత్తగా పార్టీ పెట్టి అధికారానికి చేరువలో ఉన్న విజయ్ అయినా, బెంగాల్‌లో బీజేపీ అయినా తెలుసుకోవాలి. స్థానికంగా మమతకు దీటైన నాయకులు లేకపోయినా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల వ్యూహం, వారి ప్రచార హోరు పనికొచ్చాయి. ఈ గెలుపు నిరంతరం కావాలంటే స్థానికంగా నాయకత్వం ఎదగాలి. ఇచ్చిన హామీలు తీర్చాలి.విద్వేషపూరితవాతావరణంఅంతానికిచిత్తశుద్ధితోకృషి చేయాలి.

# రియా బోల్డ్ డెనిమ్ లుక్ వైరల్



ఊహించనిది జరిగితే దానిని ఎదుర్కోవడమే ధైర్యవంతుని లక్షణం. అలాంటి ధైర్యం తనకు ఉందని నిరూపించింది రియా చక్రవర్తి. తూనీగ తూనీగ సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెట్టిన రియా చక్రవర్తి బాలీవుడ్ యువహీరో సుశాంత్ సింగ్ తో ప్రేమాయణం సాగించడం, డ్రగ్స్ స్కామ్, మనీలాండరింగ్‌లో తన పేరు వినిపించడం, అనంతరం సుశాంత్ ఆత్మహత్య వగైరా సంచలనాలు అయ్యాయి. ఈ కేసులో రియా చక్రవర్తి అరెస్టయి జైలులో కొన్ని నెలలపాటు ఉండాల్సి వచ్చింది. ప్రస్తుతం బెయిల్ పై బయటే ఉన్న రియా తిరిగి తన జీవితాన్ని కొత్త కోణంలో చూపించేందుకు చేయని ప్రయత్నం లేదు. రియా చక్రవర్తి తన మాజీ ప్రియుడు, నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ జూన్ 2020లో మరణించిన తర్వాత తనపై వచ్చిన అభియోగాలు క్లియర్ కావడానికి ముందు కొంతకాలం జ్యుడీషియల్ రిమాండ్‌లో కూడా ఉంది. దీనిపై అప్పట్లో హ్యూమన్స్ ఆఫ్ బాంబేతో మాట్లాడిన రియా, వీటన్నింటికీ ముందు తాను భ్రమలతో కూడుకున్న ఆశావాదిని అని తెలిపింది. తాను ఎప్పుడూ తన పనిని ఆస్వాధించాలనుకుంటానని, ఎలాంటి లక్ష్యాలు లేకుండా ఆర్థికంగా స్వతంత్రంగా ఉండాలని కోరుకుంటానని రియా చక్రవర్తి అన్నారు. ఆరోపణల కారణంగా..దేశం మొత్తం నాపై ఎలాంటి అభిప్రాయాన్ని కలిగి ఉంటుందో, మంచి లేదా చెడును మరచిపోతుందని నేను కచ్చితంగా ఊహించలేను! నటిగా కూడా నా ఆశయం ఎప్పుడూ నంబర్ 1 కాదు.. నేను ఒక క్రాఫ్ట్‌గా నటనను ఆస్వాధించడం ప్రారంభించాను. దాని గురించి లక్ష్యాలు లేవు. జగరబోయేదానికి ఎవరూ నన్ను సిద్ధం చేయలేదు. వారు నన్ను.. చుడైల్, కాలా జాదు కర్నే వాలీ, నాగిన్ లాంటి పేర్లతో పిలుస్తారు.. కానీ నేను దేనినీ నిజంగా పట్టించుకోను. ఇలాంటివి ఇంతకుముందు నన్ను కలవరపెట్టేవి కానీ ఇప్పుడు కాదు! అని తెలిపింది. అయితే రియా తన జీవితాన్ని తిరిగి పొందాలంటే %-%క్షమించే మార్గం%-%లో వెళ్ళవలసిందిగా భావించానని, దాదాపు బలవంతంగా ఇది జరిగిందని చెప్పింది. జరిగి నదంతా క్షమించాలని నా హృదయంలో ఉంటుందని నేను అనుకోలేదు. కానీ నేను చాలా కాలంగా చాలా కోపంగా ఉన్నందున క్షమాగుణం సింపుల్ మార్గంగా మారింది. నాకు వచ్చిన కోపం అంతా గట్ సమస్యలు.. అసిడిటీ మాత్రమే. నేను దాదాపు మూడేళ్లపాటు ఎసిడిటీతో చాలా బాధపడ్డాను. క్షమాపణ ఒక్కటే ఆప్షన్‌గా మారింది. నేను దాదాపు క్షమాపణ మార్గంలోకి వెళ్ళవలసి వచ్చింది.. అని తెలిపింది. 2020లో సుశాంత్ మరణించిన తర్వాత, రియా అతడి ఆత్మహత్యకు ప్రేరేపించిందని ఆరోపణలు వచ్చాయి. మనీలాండరింగ్ ఆరోపణలపై రియాను ఆమె సోదరుడు షోక్‌ను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రశ్నించింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కేసును స్వాధీనం చేసుకున్న తరువాత, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి) సుశాంత్‌కు గంజాయి సరఫరా చేశారనే ఆరోపణతో రియాను ఆమె సోదరుడిని అరెస్టు చేసింది. అయితే సుశాంత్ డ్రగ్స్ వ్యసనానికి రియా ఆర్థిక సహాయం చేసిందనే ఎన్‌సిబి సిద్ధాంతాన్ని బాంబే హైకోర్టు తిరస్కరించింది. రియా వరుస ఫోటోషూట్లు: రియా చక్రవర్తి ఇటీవల గతాన్ని మరిచి యాక్టివ్ గా ఉంటోంది. సోషల్ మీడియాల్లో నిరంతరం తన లేటెస్ట్ ఫోటోషూట్లను షేర్ చేస్తూ అభిమానుల్లో ఉత్సాహం నింపుతోంది. ఒక వివాదం తర్వాత తనకు అవకాశాలిచ్చేవారు కరువయ్యారు. కానీ మొక్కవోని ధీక్షతో తన వంతు ప్రయత్నాలను ఆపడం లేదు. ఇటీవల సోషల్ మీడియాల్లో రియా గ్లామ్ ఫోటోగ్రాఫ్స్ వేగంగా వైరల్ అవుతున్నాయి. తాజా ఫోటోషూట్ లో రియా డెనిమ్స్ లో స్టన్నింగ్ లుక్ తో కనిపించింది. ఓవైపు డెనిమ్స్ ధరించినా ఇన్నర్ అందాలను ఎలివేట్ చేయడంలో రియా ఎక్కడా తగ్గలేదు. మెడలో గోల్డ్ పెండెంట్ చైన్ రియా అందాలను స్పైసప్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్



# జీవనశైలి, ఆహారం హోమియోపతి చికిత్సల ప్రభావాన్ని ఎలా ప్రభావితం చేస్తాయి?




లైఫ్ : పిల్లలు, గర్భిణీ స్త్రీలకు హోమియోపతి సురక్షితమేనా..?హోమియోపతి ప్రత్యేకించి ప్రభావవంతంగా ఉండే నిర్దిష్ట పరిస్థితులు లేదా వ్యాధులు ఏమైనా ఉన్నాయా? చికిత్స ప్రక్రియలో హోమియోపతి ప్రాక్టీషనర్ ఏ పాత్ర పోషిస్తాడు? హోమియోపతి మందులు ఎలా తయారు చేస్తారు? సాంప్రదాయ వైద్యంతో పోలిస్తే హోమియోపతి వైద్యం ఎలా పనిచేస్తుంది? దీర్ఘకాలిక రోగాలకు హోమియోపతి మందులు ప్రభావవంతంగా పనిచేస్తాయా? హోమియోపతి మందులు పనిచేసే విషయంలో శాస్త్రీయ ఆధారాలేమైనా ఉన్నాయా..? సాంప్రదాయ వైద్య చికిత్సలతో పాటు హోమియోపతి మందులు తీసుకోవచ్చా..? క్యాన్సర్ కు హోమియోపతిలో చికిత్స ఉందా..? దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు హోమియో వైద్యంతో తగ్గుతాయా..? హోమియో మందులు తీసుకుంటే ఏమేమి తినకూడదు..? హోమియోపతి వైద్య విధానంలో ఎలాంటి వ్యాధులు తొందరగా తగ్గుతాయి..? అల్లోపతి మందులతో పాటు హోమియోపతి మందులు వాడొచ్చా..? దీనివల్ల ఏమైనా ఇబ్బందులు వస్తాయా..? హోమియో మందులు వాడేటప్పుడు ఆహార నియమాలు పాటించాలా..?హోమియోపతి అంటే ఏమిటి..?అది ఎలా పని చేస్తుంది? హోమియోపతి మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు ఏమిటి? హోమియోపతి చికిత్స ఫలితాల విషయంలో సాధారణంగా ఎంత సమయం పడుతుంది..? ఒక నిర్దిష్ట పరిస్థితికి హోమియోపతి నివారణను ఎలా ఎంచుకోవాలి? హోమియోపతి చికిత్స ద్వారా ఎలాంటి వ్యాధులు తొందరగా నయమవుతాయి..? ఈ అంశాలకు సంబంధించి ప్రముఖ హోమియో వైద్య నిపుణులు మధు వారణాసి సాక్షిలైఫ్ కు వివరించారు. ఈ కింది వీడియో చూసి ఆ విశేషాలు ఆయన మాటల్లోనే తెలుసుకోండి.

గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.





# చీరందంలో షేక్ చేసిన షాకింగ్ బ్యూటీ!



బాలీవుడ్ బ్యూటీ ఫాతిమా షనా షేక్ సుపరిచితమే. చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ 'దంగల్' సినిమాతో దేశమంతా ఫేమస్ అయింది. ఆ ఒక్క పాత్ర ఫాతిమా బాలీవుడ్ కెరీర్ నే మార్చేసింది. గీతా ఫోగాట్ పాత్రలో అమ్మడు అభినయించిన తీరు గొప్ప పేరును తీసుకొచ్చింది. ఆ పాత్రలో ఫాతిమా సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ ఎన్నో ప్రశంసలు తెచ్చి పెట్టింది. ఆ సినిమా తర్వాత నటిగా బిజీ అయింది. / అంతకుముందు మెయిన్ లీడ్స్ లో కొన్ని సినిమాలు చేసినా..ఏ సినిమా తీసుకురాని గుర్తింపు దంగల్ తీసుకొచ్చింది. ఆ రకంగా ఫాతిమ కెరీర్ లో దంగల్ ఓ గొప్ప చిత్రంగా నిలిచిపోయింది. ఇప్పటికీ అదే క్రేజ్ తో అవకాశాలు అందుకుంటుంది. కానీ ఆ రేంజ్ సక్సెస్ మాత్రం రావడం లేదు. -థగ్స్ ఆఫ్ హిందుస్తాన్- ..-లుడో-.. -సురాజ్ పే మంగల్ బారీ -.. -అజీబ్ దస్తాన్స్ -..-థార్-..-ధక్ ధక్- లాంటి సినిమాలు చేసినా కలిసి రాలేదు. గతేడాది రిలీజ్ అయిన సామ్ బహదూర్ మాత్ర ఊరటనిచ్చిన చిత్రంగా నిలిచింది. వీటన్నింకటే ముందే అమ్మడు టాలీవుడ్ లో %-%నువ్వు నేను ఒకటవుదాం- అనే చిత్రంలో నటించింది. ఆ సినిమా సక్సెస్ అయి తెలుగులో అవకాశాలు వచ్చి ఉంటే ఇక్కడే ఉండేదేమో. కానీ అలా జరగలేదు. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండటం రేర్. అప్పుడప్పుడు ఫోటోలు పోస్ట్ చేసినా? పద్దతైన ఫోటోలతోనే మెప్పించే ప్రయత్నం చేస్తుంది. అమ్మడు గ్లామర్ షోకి దూరంగా ఉంటుంది. చాలా రేర్ గానే స్కిన్ షో చేస్తుంది. తాజాగా ఫాతిమా చీరందంలో తళుకులీనింది. లైట్ పింక్ బ్యాక్ గ్రౌండ్ ని మ్యాచ్ చేస్తూ క్రీమ్ కలర్ సారీలో ఒదిగిపోయింది. షోల్డర్ లెజ్ బ్లౌజు సొగసైన ఫోజులిచ్చింది. చెవులకు దిద్దులు ధరించింది అమ్మడి మ్యాకప్ అలకంరణ ప్రతీది మరింత అందంగా తీర్చిదిద్దాయి. ఈసారి మాత్రం కాస్త స్కిన్ షోకి ఛాన్స్ ఇచ్చింది. టోన్డ్ బాడీని హైలైట్ చేసే ప్రయత్నం చేసింది. నడుము ఒంపు సొంపుల్లో యద అందాలతో మైమరిపించింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతోంది.

# రకుల్ వేగం అక్కడా తగ్గినట్లుందే!



గడిచిన రెండేళ్ల కాలంలో రకుల్ ప్రీత్ సింగ్ ఏ రేంజ్ లో సినిమాలు చేసిందో చెప్పాల్సిన పనిలేదు. వచ్చిన ఏ అవకాశాన్ని విడిచిపెట్టలేదు. చిన్న పెద్ద అనే సినిమా లేకుండా పనిచేసింది. ఒకానొక దశలో అమ్మడి వేగం చూసి కిలాడీ అక్షయ్ కుమార్ నే పక్కకు నెట్టేస్తుందా? అన్న సందేహం సైతం తెరపైకి వచ్చింది. అంతటి ఇబ్బడి ముబ్బడిగా సినిమాలు చేసింది. అయితే 2024లో మాత్రం ఆ వేగంగా బాగా తగ్గింది. / ఇప్పటి వరకూ ఈ ఏడాది కేవలం - ఆయలాన్-, - ఇండియన్-2 - సినిమాలతో మాత్రమే ప్రేక్షకుల ముందుకొచ్చింది. వీటిలో ఆయలాన్ మాత్రమే సక్సెస్ అయింది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఇండియన్-2 మాత్రం డిజాస్టర్ గా మిగిలింది. మరి ప్రస్తుతం అమ్మడి లైనప్ ఎలా ఉంది? అంటే పూర్తిగా డల్ గానే కనిపిస్తోంది. %-% ఇండియన్ -2 - కి కంటున్యూటీగా -ఇండియన్-3%-% లోనూ కనిపిస్తుంది. కాబట్టి ఆ చిత్రాన్ని కౌంట్ చేయాల్సిన పనిలేదు. మరి చేతిలో ఉన్న సినిమా లెక్క? ఏంటి అంటే కేవలం ఒక్క చిత్రం మాత్రమే ఉంది. అదే %-%దే దే ప్యార్ దే-2%-%. ఈ సినిమా తప్ప ఇంకే సినిమా చేతిలో లేదు. ఈ సినిమా వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ అవుతుంది. అంతవరకూ రకుల్ సినిమాల కోసం ఎదురు చూడాల్సిన పనిలేదు. మొత్తంగా చూస్తే రకుల్ డైరీ ఇప్పుడు పూర్తి ఖాళీగా కని పిస్తుంది. సక్సెస్ వస్తే తప్ప కొత్త సినిమాలు వచ్చే పరిస్థితి కనిపించలేదు. ఇక సోషల్ మీడియాలో మాత్రం అమ్మడు నిత్యం యాక్టివ్ గానే కొనసాగుతుంది. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో కుర్రాళ్లను హీటెక్కిస్తుంది. పెళ్లైనా అమ్మడు ఏమాత్రం వేగం తగ్గించలేదు. తాజాగా ఎల్లో ఇండియా కవర్ పేజీపై తళుక్కున మెరిసింది. బ్లూ కాంబినేషన్ దుస్తుల్లో మిరుమిట్లు గొలుపుతుంది. అమ్మడి మ్యాకప్ అలంకరణ ప్రతీది రకుల్ బ్యూటీని అంతకంతకు రెట్టింపు చేసింది. ప్రస్తుతం ఈ ఫోటో నెటింట వెరల్ గా మా



NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -“APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .